జాతీయ దినపత్రిక

Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :148 పేజీలు 8 వెల : 5 బుధవారం 25 మార్చి 2026



విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ TV చానెల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV

Contact : 94401 40418, 63038 17489





## మిట్టల్ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రకు వరం

**ఇక్కడి పారిశ్రామిక అభివృద్ధిలో కీలకం**

**కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు**

లక్షలాదిమందికి పైగా నిరుద్యోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనుందని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. ఏటా 17 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగనుందని వివరించారు.



# సిఎం చంద్రబాబుతో సంజయ్ దత్ భేటీ

**అమరావతిలో ఫిలిం సిటీ వ్యవహారాలపై చర్చ**

అమరావతి: అమరావతిలో త్వరలోనే ఏపీలో భారీ సినీ స్టూడియోలు లేదా అంతర్జాతీయ స్థాయి ఫిలిం సిటీ నిర్మాణంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం కనిపిస్తోంది. మంగళవారం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సంజయ్ దత్ బృందం నేరుగా వెలగపూడిలోని సచివాలయానికి వెళ్లి ముఖ్యమంత్రిని కలిశారు. గత ఫిబ్రవరిలో ముంబై వేదికగా మంత్రి నారా లోకేశ్‌తో జరిగిన చర్చల కొనసాగింపుగానే ఈ పర్యటన సాగుతున్నట్లు తెలుస్తోంది. సంజయ్ దత్‌తో పాటు బాలీవుడ్‌కు చెందిన ముగ్గురు కీలక ప్రముఖులు ఈ భేటీలో పాల్గొన్నారు. గౌరవ్ దూబే , కునాల్ పటేల్, అనుజ్ కుమార్ వీరిలో ఉన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఒక భారీ ఫిలిం సిటీ లేదా సినిమా హబ్ అవసరం ఎంతైనా ఉంది. గతంలో లోకేశ్‌తో జరిగిన భేటీలో సంజయ్ దత్ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. ఈ ఫిలిం సిటీని అమరావతి పరిసరాల్లో లేదా విశాఖపట్నంలో ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. సినిమా షూటింగ్‌ల కోసం ఏపీని ఒక గమ్యస్థానంగా మార్చడానికి ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, మౌలిక సదుపాయాలపై సీఎం చంద్రబాబు సంజయ్ దత్ బృందానికి వివరించినట్లు తెలుస్తోంది. ఏపీలో సినిమా ఇండస్ట్రీకి అవసరమైన లొకేషన్లు పుష్కలంగా ఉన్నాయి. సంజయ్ దత్ వంటి అగ్ర నటులు ఇక్కడ స్టూడియోలు లేదా ఫిలిం సిటీలను నిర్మిస్తే స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది. బాలీవుడ్, సౌత్ సినిమాల కలయికతో ఏపీ సినీ హబ్‌గా మారుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.



# పునర్విభజనతో మరిన్ని అవకాశాలు

**పునర్విభజనపై వాస్తవిక దృక్పథంతో ముందుకు వెళ్దాం**

**గెలుపే లక్ష్యంగా స్థానిక పోరుకు సిద్ధమవ్వండి**

**నిలబడిన ప్రతి చోటా జనసేన జెండా ఎగిరేలా కష్టపడండి**

**నియోజకవర్గాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్ళాలి వారంలో ఒకరోజు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం తప్పనిసరి పార్టీ బలంగా ఉంటేనే ప్రజాప్రతినిధులు బలంగా ఉంటారు పార్టీ నేతలకు జనసేనాని పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం**




## మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

క్రిష్టియానిటిలో కుల వ్యవస్థ లేదు

క్రిష్టియన్ మతం స్వీకరిస్తే ఎస్సీ,ఎస్టీ హక్కులు ఉండవు

హిందువుల,సిక్కు, బౌద్ధ మత్‌స్థులకే కుల హక్కులు

ఎపి హైకోర్టు తీర్పును సమర్ధించిన సుప్రీం కోర్టు




## హైదరాబాద్‌లో భారీ వర్షం

# గ్యాస్ కొరతపై నిజాలు చెప్పండి

## జీవన్‌రెడ్డితో ఫలించని పిసిసి చీఫ్ దౌత్యం

పార్టీ వీడొద్దని కోరిన మహేశ్ గౌడ్

నిర్ణయం ఎవరి చేతుల్లోనూ లేదన్న జీవన్ రెడ్డి

తనను పార్టీలో కావాలనే దూరం పెట్టారన్న ఆవేదన

నేడు పార్టీ కార్యకర్తలతో భేటీకి పిలుపు







**దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్**

**వారికి ఆరువేల పెన్షన్ హామీ ఏమయ్యింది**

**దివ్యాంగులకు మద్దతుగా నేడు ఇందిరాపార్క్ వద్ద ధర్నా**

**ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

100 రోజుల్లోనే 6 వేల పెన్షన్ అని చెప్పింది. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ దివ్యాంగులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీనిచ్చింది. బ్యాక్ లాగ్ పోస్టుల విషయంలో, చదువుల విషయంలో కానీ చాలా చాలా వాగ్దానాలు వారి అభయహస్తం మేనిఫెస్టోలో చాలా వివరంగా ఇచ్చారు.




## క్షయవ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తం అవసరం

వ్యాధి లక్షణాలు గుర్తించి చికిత్స తీసుకోండి

ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందిస్తోంది

నాపా ప్రతినిధుల అవేర్‌నెస్ కార్యక్రమం అభినందనీయం

వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ




## ఇవి వాహనాలపై 20శాతం డిస్కౌంట్

# బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని బిఆర్ఎస్

ఏం తప్పు చేశామని అంతలా విమర్శలు

విద్యార్థులకు అల్పాహారం ఇవ్వడం తప్పా

మహిళలను కోటీశ్వరులను చేయాలనుకోవడం తప్పా

బీమా పథకంలో ఆదుకోవాలనుకోవడం సరికాదా

బడ్జెట్ ప్రతులు చించి ఎందుకు పారిపోయారు

గతంలో అసెంబ్లీలో మాట్లాడే పరిస్థితి ఉండేదా

బడ్జెట్‌పై చర్చకు సమాధానంలో బిఆర్ఎస్‌పై భట్టి చురకలు



హైదరాబాద్: బడ్జెట్‌లో మేం ఏం తప్పు చేశామని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఇవ్వడాన్ని కూడా ఓర్వలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. కుటుంబాలకు బీమా సౌకర్యం మిగతా 2లో

ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, తమ ఆలోచనలన్నీ ప్రజల అవసరాల చుట్టూనే తిరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని భట్టి తెలిపారు.




## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు

కోవిడ్ తరహా సంక్షోభం

నేడు అఖిలపక్షంతో ప్రభుత్వం భేటీ ?

# మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

న్యూఢిల్లీ: మతమార్పిడికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మతం మారిన ఎస్సీలకు ఆ హోదా ఉండదని స్పష్టం చేసింది. క్రిష్టియన్‌లోకి మారిన వారికి ఎస్సీ కింద లభించే వెసలుబాటు ఉండదని తేల్చింది. మతం మారితన తరవాత అట్రాసిటీ చట్టం కింద కేసులపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సీ హక్కులు పొందలేరని స్పష్టం చేసింది. హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఆ హక్కులు పొందుతారని పేర్కొంది. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చింతాడ ఆనంద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టి.. మంగలశారం తుది ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్ చింతాడ ఆనంద్ ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్వహించడంపై అక్కల రామిరెడ్డితో పాటు స్థానికులు అభ్యంతరం తెలిపారు. వారిపై అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఆనంద్ కేసు పెట్టారు. ఆ కేసును కొట్టివేయాలంటూ రామిరెడ్డి, స్థానికులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. చింతాడ ఆనంద్ పాస్టర్‌గా పనిచేస్తుండటంతో క్రైస్తవుడవుతారని.. రాజ్యాంగం ప్రకారం షెడ్యూలు కులాలకు సంబంధం ఉండదని రామిరెడ్డి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. పుట్టుకతో హిందువు అయినా.. క్రైస్తవం స్వీకరించడంతో ఆనంద్ షెడ్యూల్ కులానికి చెందరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు ఆయనకు వర్తించవని, ఫిర్యాదు చట్ట వ్యతిరేకమని.. తమపై పెట్టిన కేసుకు విచారణార్హత లేదని వాదించారు. రామిరెడ్డి తరఫు న్యాయవాదుల వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. క్రైస్తవ మతంలో కులవ్యవస్థ లేదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారికే ఎస్సీ హక్కులు పొందే అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా కాకుండా మతం మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చి చెప్పింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని స్పష్టం చేసింది. పాస్టర్ ఆనంద్ దశాబ్దానికి పైగా క్రైస్తవంలో ఉన్నారని.. తిరిగి మారలేదని నిరూపణ అయిందని ధర్మాసనం పేర్కొంది.

# క్షయవ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తం అవసరం

హైదరాబాద్: క్షయవ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. ఇది సమాజానికి పట్టిన చీడ అన్నారు. కేం÷-దర రాష్ట్ర ప్రభుత్వాలు క్షయవ్యాధి న ఇవారణకు అనేక చర్యలు తీసుకుంటున్నా..మళ్లీ ఇది విజృంభించడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. క్షయ లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం ఉచిత వైద్యం అందిస్తోందని అన్నారు. అంతర్జాతీయ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి మాట్లాడారు. అనుమానం ఉన్న ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలన్నారు. లేకుంటే ఒకరి నుంచి మరొకరికి ఇది వ్యాప్తి చెంది సమాజానికి సవాల్ చేయగలదన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో యువ పల్మనాలజిస్టులు చేపట్టిన చైతన్య కార్యక్రమాన్ని మంత్రి అభినందించారు. ప్రతి ఒక్కరూ ఇలా చైతన్యం చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ క్రమంలో సామాజిక బాధ్యతగా గుర్తించిన యువ వైద్యులు ఓ బృందంప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, చైతన్యం చేయడానికి పూనుకున్నారు. హైదరాబాద్ నగరంలో పెద్ద ఎత్తు ప్రచార కార్యక్రమాలకు దిగారు. మంగళవారం ప్రపంచ టిబి దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో చైతన్యం కోసం వాకథాన్ నిర్వహించారు. ఆదివారం సంజీవయ్యపార్క్‌లో నిర్వహించిన వాకథాన్‌తో పాటు మంగళవారం కెబిఆర్ పార్క్‌లో కూడా దీనిని నిర్వహించారు. న్యూ ఏజ్ పల్మనాలజిస్ట్స్ అసోసియేషన్ కోర్ కమిటీ నాపా ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టింది. ఇందులో ప్రముఖ పల్మనాలజిస్టు డాక్టర్లు డా. అంకిత్ కోట్ల, డా. వివేక్ వర్ధన్ వీరపనేని,డా. బి. అనిరుధ్,డా. రోహిత్ రెడ్డి,డా. గోవర్ధన్ రెడ్డి, డా. కె. ప్రశాంత్ ,డా. ఉపేంద్ర, డా. ఓబుల్ రెడ్డిలు ఉన్నారు. వీరంతా కలసి ఈకార్యక్రమం ద్వారా ప్రజాచైతన్యం కోసం వాకథాన్ మంగళవారం కెబిఆర్ పార్క్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ పల్మనాలజిస్టు డాక్టర్లు డా. విష్ణున్ రావు వీరపనేని, డా. సుధాకర్ కంది,డా. టిఎల్ఎన్ స్వామి,డా. దయానంద్ తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచవ్యాప్తంగా 18 లక్షల మరణాలతో 1.04 కోట్ల కొత్త కేసులు నమోదైనవి అని నివేదించిందని అన్నారు. అవగాహనను పెంచడానికి, ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని 1982 నుండి ప్రతి సంవత్సరం మార్చి 24న జరుపుకుంటున్నామని అన్నారు. తమ బాధ్యతగా నాపా ప్రతినిధులంతా కలసి ప్రజలను చైతన్యం చేసేందుకు ముందుకు వచ్చామని నాపా ప్రతినిధి డాక్టర్ వివేక వర్ధన్ వీరపనేని అన్నారు. ప్రజలు అప్రమత్తం కావలని, సకాలంలో వైద్యుల సలహాలు తీసుకుని, చికిత్సకు సిద్ధం కావాలని వీరంతా సూచించారు.ద

# ఇవి వాహనాలపై 20శాతం డిస్కౌంట్

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రయత్నిస్తున్నామని.. అందుకోసం ఈ ప్రయత్నం తీసుకువచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను సైతం తీసుకుని వస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రధాన నగరాలు.. తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్లే ఈ విధంగా తయారవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది. ఈ నేపథ్యంలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.

# బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని బిఆర్ఎస్

కల్పించడం నేరమా అని నిలదీశారు. కుటుంబంలో పెద్ద మరణిస్తే.. ఆ కుటుంబ పరిస్థితి తలకిందులైపోతుంది. అలాంటి కుటుంబాలకు ఆర్థిక సమస్యలు ఉండకూడదని బీమా కల్పించాం. సంక్షేమ పథకాల గురించి చెబుతుంటే.. వినడానికి బీఆర్ఎస్‌కు సమయం లేదా? క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కావాలని ఉద్యోగులు పదేళ్ల నుంచి అడుగుతూనే ఉన్నారు. గతంలో వారు మాట్లాడేందుకు కూడా భయపడే పరిస్థితి కల్పించారు. గతంలో నేను ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. డిప్యూటీ సీఎం హోదాలో బడ్జెట్ ప్రవేశ పెడితే.. బడ్జెట్ పత్రాలు చించి సభ నుంచి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ సభ్యులు చెప్పిందే మేం వినాలి.. వినకపోతే మేం వెళ్లిపోతామంటున్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చులకనగా చూడకండి అంటూ భట్టి చురకలంటించారు. రైతు భరోసా పథకాన్ని బీఆర్ఎస్ ఎన్నికల స్కీమ్‌గా మార్చుకుంది. 2018లో ప్రజలు ఓట్లేసేందుకు క్యూలైన్‌లో ఉండగా.. రైతు భరోసా నిధులు జమచేశారు. మేం ఎప్పుడూ ఎన్నికల కోసం రైతు భరోసా నిధులు జమచేయలేదు. రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం. రైతులకు ఉచిత కరెంట్ పథకం పేటెంట్ హక్కు మాదే. వ్యవసాయాన్ని పండగలా చేసిందే కాంగ్రెస్. మా ప్రభుత్వం రాగానే రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసింది. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదన్నదే బీఆర్ఎస్ ఆలోచన అంటూ దుయ్యబట్టారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే మా లక్ష్యం అని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో భట్టి విక్రమార్క ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలను, ఉద్యోగులను నిర్బంధించిన వారు.. ఇప్పుడు ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బ్జడెట్‌ను వినే ఓపిక లేక సభ నుంచి వెళ్ళిపోవడం వారి అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న నాకు జరిగిన అవమానాలు రికార్డుల్లో స్పష్టంగా ఉన్నాయి. ప్రజల సమస్యల కోసం మైక్ అడిగితే ఇవ్వని వారు, నేడు మేము ప్రతి అంశానికి సమాధానం ఇస్తామన్నా వినకుండా పారిపోతున్నారని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, తమ ఆలోచనలన్నీ ప్రజల అవసరాల చుట్టూనే తిరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని భట్టి తెలిపారు. ఏదైనా కారణంతో ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకూడదన్న ఉద్దేశంతో రూ. 1.20 కోట్ల ప్రమాద భీమా కల్పించామని, దీనివల్ల 7.50 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని వివరించారు. గతంలో ఉద్యోగులను హౌస్ అరెస్టులు చేసి, భయం భయంగా బతికించిన బీఆర్ఎస్ నేతలకు ఈ సంక్షేమం ఇష్టం లేకే సభను వీడారని విమర్శించారు. పేద విద్యార్థులు ఖాళీ కడుపుతో బడికి రావద్దన్న ఆలోచనతో పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగిజావ అందించాలని నిర్ణయించామన్నారు. అంతేకాకుండా, ఇంటర్ విద్యార్థులకు కూడా మొట్టమొదటిసారి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయబోతున్నామని, ఈ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్షం బ్జడెట్ కాగితాలు చించి చెవిలో పెట్టుకుని వెళ్ళిపోయారని ఎద్దేవా చేశారు. వ్యవసాయాన్ని పండుగ చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని చెబుతూ, ఉచిత విద్యుత్ అనేది కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు రూ. 14 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.

# జీవన్‌రెడ్డితో ఫలించని పిసిసి చీఫ్ దౌత్యం

జగిత్యాల: తన పదేళ్ల ఒంటరి పోరును పార్టీ అధిష్ఠానం చిన్నచూపు చూసిందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పీసీసీ చీఫ్ పదవి రాకున్నా.. పార్టీ అధికారంలోకి వచ్చినందుకు సంతోషపడ్డానన్నారు. మంగళవారం జగిత్యాలలోని తన నివాసానికి పార్టీ అధిష్ఠానం పంపిన దూతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల్లో తనది పూలబాట కాదని.. ముళ్ల బాట అని స్పష్టం చేశారు. పీసీసీ చీఫ్ కాబట్టి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి, సీఎల్పీ లీడర్ కాబట్టి భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారన్నారు. కానీ తాను శాసన మండలిలో నేతను అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గుర్తు చేశారు. మరి తనకెందుకు అన్యాయం చేశారంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను ఈ సందర్భంగా జీవన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపుల్లో మనకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదర్శం కాదు కదా? అంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన చరకలంటించారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలు ఏమిటి? మనం చేస్తున్నదేమిటంటూ రాష్ట్రంలోని పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా నిలదీశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ వంటి నేతలు ఇచ్చిన హామీ అమలు కాకపోతే పార్టీ ఎందుకంటూ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా కొంత అసహనం వ్యక్తం చేశారు. అధిష్ఠానం తనను బుజ్జగించలేదని చెప్పారు. తాను పార్టీ వీడి వెళు ్తన్నానని తెలిసి.. అలా వచ్చి వెళ్లారంటూ కాంగ్రెస్ ప్రతినిధుల రాకపై జీవన్ రెడ్డి స్పందించారు.కాంగ్రెస్ పార్టీని వీడొద్దని మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని కోరామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్‌రెడ్డితో



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సాకేవత్‌తో కలిసి ఆయన సమావేశమయ్యారు. సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర, 43 ఏళ్ల అనుభవం ఉన్న నాయకుడు జీవన్‌రెడ్డి. ఆయన మాకు తండ్రిలాంటివారు. రాజకీయాల్లో ఆయన సీనియర్ నేత. జీవన్‌రెడ్డిని కొన్ని ఇబ్బందులకు గురయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆయన్ను వదలుకోదలచుకోలేదు. పార్టీ వీడే అంశంలో పునరాలోచన చేయాలని కోరాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్ రెడ్డితో పీసీసీ అధ్యక్షులు మహేష్ భేటీ ముగిసింది. పార్టీలో కొనసాగండి, పార్టీని వీడకండి. భవిష్యత్తుపై చర్చిద్దామని పీసీసీ చర్చలు జరిపారు. ఏఐసీసీ నాయకులు సైతం పార్టీలోనే కొనసాగాలని జీవన్ రెడ్డిని కోరారు. భేటీ అనంతరం మహేష్‌గౌడ్ మాట్లాడారు. 'జీవన్ రెడ్డి మా తండ్రి సమానులు. 43 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఆయనది. రాష్ట్రంలో అంతకన్నా సీనియర్ నాయకులు లేరు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొంత ఇబ్బంది పడ్డారు. ఈ వయసులోనూ ఇబ్బంది పడ్డారు. కొన్ని సార్లు రాజకీయంలో అనుకోని నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. జీవన్‌రెడ్డి ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి నా సూచనల మేరకు మంత్రి శ్రీధర్ బాబు వచ్చారు. నేను కూడా ఈ రోజుల కలిశాను. కాంగ్రెస్‌తో అనుబంధాన్ని తెంచొద్దని, మమ్మల్ని వీడొద్దని వారికి విన్నవించడం జరిగింది. కార్యకర్తల ఒత్తిడి తదితర కారణాల వల్ల వారు ఈ నిర్ణయం తీసుకుంది. వారు పార్టీలోనే ఉండాలని ఏఐసీసీ పట్టుబడుతోంది. నాకు జీవన్‌రెడ్డితో 1986 నుంచి పరిచయం. అప్పటి నుంచి మాకు రాజకీయంగా సలహాలు ఇచ్చారని తెలిపారు. జీవన్ రెడ్డి రాజీనామా చేయరు అనే ఆశతో ఇక్కడి నుంచి వెళు ్తన్నామని మహేష్‌కుమార్ గౌడ్ చెప్పారు.అయితే వారు ఎలాంటి హామీ ఇవ్వలేక పోయారు. దీంతో ఆయనకు సూచనలు చేసి వెనుదిరిగారు. పార్టీ మారడామా లేదా అన్నది కూడా తన చేతిలో లేదని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి వ్యాఖయానించారు. ఇప్పటికే శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌లు ఓమారు జీవన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఇక ఈ భేటీ అనంతరం ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఈ చర్చలు ఫలించలేదు. జీవన్‌రెడ్డి ఇంటిపై ఉన్న కాంగ్రెస్ ఫ్లెక్సీని అభిమానులు తొలగించారు.

ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది పరిష్కారం లేని సమస్యగా మారింది.. సమస్యకు పరిష్కారం నా దగ్గర లేదు.. వారి దగ్గర కూడా లేదు. రేపు 10 గంటలకు కార్యకర్తలు అందరు భేటీ అవ్వండి. గార్డెన్‌కి రండి.. రేపు భవిష్యత్తు, పయనం ఎలా ఉంటుందో తెలియదు.. కాంగ్రెస్ పార్టీలో ఉండి స్వపక్షంతో యుద్ధం నేను చేయలేను. నేను నా నిర్ణయం రేపు ప్రకటించబోతున్న.. నా నిర్ణయం దైవ నిర్ణయంగా భావిస్తున్నా.' అని జీవన్‌రెడ్డి తెలిపారు. ఇక కాంగ్రెస్‌కు రేపు జీవన్‌రెడ్డి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.

# మిట్టల్ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రకు వరం

న్యూఢిల్లీ: అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ఏపీ పారిశ్రామిక రంగంలో చారిత్రాత్మక ఘట్టమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర తలరాతను మార్చనున్న మెగా స్టీల్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఇదని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌గా ఏపీ ప్రాజెక్ట్ రికార్డు సృష్టించనుందని తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. లక్షలాదిమందికి పైగా నిరుద్యోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనుందని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. ఏటా 17 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగనుందని వివరించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఈ ప్రాజెక్ట్ కీలక మైలురాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషితో ఈ భారీ ప్రాజెక్ట్ సాకారమైందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఆర్సెలార్ మిట్టల్ - నిప్పన్ స్టీల్ ఇండియా ప్లాంట్ ఇంజిన్‌గా మారనుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.ద

# గ్యాస్ కొరతపై నిజాలు చెప్పండి

## అసెంబ్లీ గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ ఆందోళన




హైదరాబాద్: రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ కొరతపై బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముందుగా గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ సభ్యులు గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో నిరసన తెలిపారు. పెరిగిన ధరలపై ఆందోళన వ్యక్తం చేశారు. అవే ప్లకార్డులతో అసెంబ్లీకి బయల్దేరి వెళ్లారు. గ్యాస్ కొరత లేదని చెబుతూనే హోటళ్లు, చిరు వ్యాపారులకు వాణిజ్య సిలిండర్ల సరఫరాను నిలిపివేయడంపై బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ కొరత కారణంగా సాధారణ ప్రజానీకంతో పాటు చిరు వ్యాపారులు, హోటల్ వ్యాపారంపై ఆధారపడిన లక్షలాది మంది ఉపాధికి తీవ్ర విఘాతం కలిగిందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గ్యాస్ సరఫరా సంక్షోభంపై ప్రజలకు నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. యుద్ధం ప్రారంభమయ్యాక ఎల్‌పీజీ సిలిండర్ల కోసం గ్యాస్ ఏజెన్సీల వద్ద చాంతాడంత లైన్లు కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. గ్యాస్ కొరత లేదని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు నమ్మబలుకు తోందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం గ్యాస్ కొరత తీవ్రంగా ఉందని చెప్పారు.

రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ కొరతపై బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముందుగా గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ సభ్యులు గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో నిరసన తెలిపారు. పెరిగిన ధరలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేంద్రం ఆధీనంలో పెట్రోలియం శాఖ ఉందని.. తామేమీ చేయలేమని రాష్ట్ర ప్రభుత్వం అంటోందని కేటీఆర్ అన్నారు. ఫ్యూచర్‌లో గ్యాస్ సిలిండర్ల సైజ్ తగ్గిస్తారనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయిని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సామాన్యులను ఇబ్బంది పెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంబోతుల కొట్లాటలో లేగలు బలైనట్లుగా సామాన్యుల పరిస్థితి ఉందని అన్నారు. యుద్ధం కారణంగా గ్యాస్ కొరత చర్చనీయాంశంగా మారిందని తెలిపారు. కొరత లేదని కేంద్రం, సప్లయి లేదని రాష్ట్రం ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు. గ్యాస్ కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్

హైదరాబాద్: దాదాపు ఆరున్నర, 7 లక్షల మంది దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ చాలా వాగ్దానాలు ఇచ్చింది. 100 రోజుల్లోనే 6 వేల పెన్షన్ అని చెప్పింది. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ దివ్యాంగులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీనిచ్చింది. బ్యాక్ లాగ్ పోస్టుల విషయంలో, చదువుల విషయంలో కానీ చాలా చాలా వాగ్దానాలు వారి అభయహస్తం మేనిఫెస్టోలో చాలా వివరంగా ఇచ్చారు. అవన్నీ కూడా మా సోదరుల దగ్గర చాలా వివరంగా వారి ఫోన్లలో, వారి మనసుల్లో ముద్రించుకొని పోయి ఉన్నయి. తెల్లారి లేస్తే శారీరకంగా అవస్థలు పడే దివ్యాంగులు కోరుతున్నది ప్రత్యేకంగా కొత్తగా ఏం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి.

# హైదరాబాద్‌లో భారీ వర్షం



హైదరాబాద్:హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులు, ఉరుములతో వర్షం పడింది. పలు చోట్ల రహదారులపై భారీగా వరద చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి వంతెనపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మణికొండలో వడగళ్ల వాన కురిసింది. యూసుఫ్‌గూడ, శ్రీకృష్ణనగర్‌లో రహదారులను వాన నీరు ముంచెత్తింది. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లిబర్టీ, హిమాయత్ నగర్, లక్డీకాపుల్, కుత్బుల్లాపూర్ తదితర ప్రాంతాల్లో రహదారులపై వాన నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

# పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు



న్యూఢిల్లీ:పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల అంశంపై సమీక్ష నిర్వహించే నేపథ్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియా అంశంపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగించిన విషయం తెలిసిందే. సోమవారం లోక్‌సభలో, ఇవాళ రాజ్యసభలో ఆయన ప్రసంగించారు. ఇరాన్ సంక్షోభం వల్ల ప్రపంచవ్యాప్తంగా దీర్ఘకాలిక ప్రభావం పడే అవకాశాలు ఉన్నట్లు లోక్‌సభలో మోదీ అన్నారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ధీటుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కోవిడ్‌ను ఎదుర్కొన్న రీతిలో రాబోయే రోజులకు సన్నద్ధంగా ఉండాలన్నారు. ఇవాళ రాజ్యసభలో కూడా మోదీ ఈ అంశాలనే ప్రస్తావించారు. అన్ని వనరుల నుంచి గ్యాస్‌ను, క్రూడ్ ఆయిల్‌ను సమీకరించే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. పశ్చిమాసియాలో యుద్ధం వల్ల తీవ్ర ఎనర్జీ సంక్షోభం ఏర్పడిందని, ఆ సంక్షోభాన్ని తట్టుకునే రీతిలో ప్రయత్నాలు జరుగుతున్నట్లు వెల్లడించారు. చర్చలు, దౌత్యం ద్వారా శాంతిని నెలకొల్పాలని భావిస్తున్నామన్నారు. యుద్ధ ఉద్రిక్తతలు తగ్గాలని, హోర్ముజ్ జలసంధిని ఓపెన్ చేయాలని ఆయన కోరారు. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఒకవేళ పశ్చిమాసియా పరిస్థితులు సుదీర్ఘ కాలం కొనసాగితే అప్పుడు పరిస్థితులు భయానకంగా ఉంటాయన్నారు. భారత్ వద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నుల రిజర్వ్ ఇంధనం ఉన్నట్లు చెప్పారు. రాబోయే రోజుల ఆ సంఖ్యను 65 లక్షల మెట్రిక్ టన్నులకు చేర్చనున్నట్లు తెలిపారు. ఇంధన నౌకల తయారీ ప్రాజెక్టు కోసం సుమారు 70 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

# పార్లమెంటులో వైసిపికి 11 వనంబర్ గది



న్యూఢిల్లీ: ఢిల్లీలోని పార్లమెంటు భవనంలో గదుల కేటాయింపు వ్యవహారం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, '11' అనే సంఖ్యకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధం ఈ ఘటనతో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. కొత్త పార్లమెంటు భవనంలో ఆయా పార్టీల బలాబలాలను చూసి స్పీకర్ కార్యాలయం గదులను కేటాయిస్తుంది. అయితే వైసీపీ ఎంపీలకు కేటాయించిన గది నంబర్ వారిని తీవ్ర కలవరానికి గురిచేసింది. స్పీకర్ కార్యాలయం మొదట వైసీపీకి మొదటి అంతస్తులో 11వ నంబర్ గదిని కేటాయించింది. ఈ నంబర్ చూడగానే వైసీపీ ఎంపీలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ కేవలం 11 స్థానాలకే పరిమితమైంది. సోషల్ మీడియాలో నెటిజన్లు వైసీపీని '11' అంటూ ఎద్దేవా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు పార్లమెంటులో కూడా అదే నంబర్ రావడం ఫ్యాన్ పార్టీ నేతలను విస్మయానికి గురిచేసింది. తమకు ఇచ్చిన గది నంబర్ మార్చాలని కోరుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ ఎంపీలు హుటాహుటిన స్పీకర్‌ను కలిశారు. 11వ నంబర్ గదిని ఎందుకు వద్దంటున్నారని స్పీకర్ ప్రశ్నించగా.. ఆ నంబర్ తమకు కలిసి రావడం లేదని, ఏపీలో తమ పార్టీ గెలిచిన సీట్ల సంఖ్య కూడా అదే కావడంతో అందరూ హేళన చేస్తున్నారని ఫ్యాన్ పార్టీ నేతలు వివరించారు. ఆ పార్టీ ఎంపీల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న స్పీకర్, వారికి 12వ నంబర్ గదిని కేటాయించారు. దీంతో వైసీపీ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. రాజకీయాల్లో సంఖ్యాశాస్త్రం సెంటిమెంట్లకు ఎంత ప్రాధాన్యం ఉంటుందో ఈ ఘటన నిరూపిస్తోంది. ఒకప్పుడు 151 సీట్లతో రికార్డు సృష్టించిన పార్టీ,

ఇప్పుడు '11' అనే అంకెను చూసి భయపడటం రాజకీయ విచిత్రమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి పార్లమెంటు మొదటి అంతస్తులో 9వ నంబర్ గదిని కేటాయించారు. కూటమి ప్రభుత్వంలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోండటంతో, ప్రధానమైన గదుల్లో ఒకటి వారికి దక్కింది.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం


# ఎట్టకేలకు వెబ్ ల్యాండ్ సమస్యలకు పరిష్కారం

**రాయచోటి, మార్చి 24: (ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లాలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న వెబ్ ల్యాండ్ సమస్యలకు పరిష్కారం!...-- రైతులకు 1దీ, పత్రాల పంపిణీ! చేశారు.జిల్లా లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 10 రెవెన్యూ భూ సమస్యలకు పరిష్కరించి సంబంధిత పట్టాదారులకు 1-దీ పత్రాలను అందజేశారు.
మార్చి మొదట వారం లో డెబ్బై రెండు, ఈ వారం లో డెబ్బై 22ఏ భూమి సమస్యలకు పరిష్కారం. చూపారు.రెవెన్యూ వెబ్ల్యాండ్ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిరంతరం చర్యలు చేపడుతోందని,, ఇందులో భాగంగా ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రెవెన్యూ వెబ్లాండ్ సమస్యలకు పరిష్కారం చూపుతూ.. మదనపల్లి, రాయచోటి సబ్ డివిజన్లో 10 వెబ్ ల్యాండ్ 1బి అడంగల్ పత్రాలకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆమోదం తెలిపారు.అన్నమయ్య జిల్లా రాయచోటి, మదనపల్లి సబ్ డివిజన్ల పరిధిలో గత అనేక సంవత్సరాలుగా సర్వే నంబర్ సవరణలు, సర్వే నంబర్ అడిషన్స్, అడంగల్ వివరాల సరిదిద్దడంపై పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ చూపిన ప్రత్యేక చొరవతో ఏళ్ల తరబడి పరిష్కారం కాని పలు రెవెన్యూ సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వెబ్ ల్యాండ్ సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి పరిష్కరించడంతో పాటు మదనపల్లి సబ్ కలెక్టర్, రాయచోటి ఆర్.డి.ఓ ఆమోదించిన 10 వెబ్ ల్యాండ్ 1దీ పత్రాలను అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆమోదం తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని కోర్ట్ హాల్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో 10 మంది రైతులకు వెబ్ ల్యాండ్ సమస్యలు పరిష్కరించి సంబంధిత 1దీ పత్రాలను జిల్లా కలెక్టర్ స్వయంగా రైతులకు అందజేశారు. మిగిలిన దరఖాస్తులపై త్వరితగతిన చర్యలు తీసుకుని పూర్తిస్థాయిలో పరిష్కారం కల్పిస్తామని పేర్కొన్నారు. మదనపల్లి సబ్ డివిజన్ రామసముద్రం,నిమ్మనపల్లె, గుర్రంకొండ, రాయచోటి సబ్ డివిజన్ క్రింద సంబేపల్లి తదితర గ్రామాలకు చెందిన పలు రెవెన్యూ సమస్యలకు సంబంధించి 1బి పత్రాలను నేడు జిల్లా కలెక్టర్ స్వయంగా రైతులకు అందజేశారు. అదే విధంగా 22ఏ భూమి సమస్యలకు సంబంధించి ఈ నెల మొదట వారం లో డెబ్బై రెండు, ఈ వారం లో డెబ్బై 22ఏ భూమి సమస్యలకు పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.మదనపల్లి, రాయచోటి సబ్ డివిజన్ పరిధిలో వెబ్ ల్యాండ్‌కు సంబంధించి వచ్చిన 10 దరఖాస్తులను సంబంధిత రెవెన్యూ రికార్డులు, పాత దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించినట్లు తెలిపారు. ముఖ్యంగా గత తొమ్మిది నుంచి పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కారం అందించేందుకు జిల్లా రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకున్నదని తెలిపారు. భూమి రికార్డులు సరిగ్గా ఉండటం రైతులకు అత్యంత ముఖ్యమని, భూమి లావాదేవీలు, పంట రుణాలు మరియు ఇతర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడంలో వెబ్ ల్యాండ్ రికార్డులు కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. రెవెన్యూ రికార్డుల్లో ఉన్న లోపాలను సరిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడమే జిల్లా పరిపాలన ముఖ్య లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా రెవెన్యూ శాఖ అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు.

## చెట్లు కాపాడండి, ప్రకృతిని రక్షించండి.

**హోళగుంద,ఉదయం న్యూస్:**



మండల పరిధిలోని నేరణికి గ్రామంలో మంగళవారం చెట్లు కాపాడండి ప్రకృతిని రక్షించండి అనే నినాదంతో ఆలూరు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కళాజాత బృందం వివిధ మ్యాజిక్ షో ల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు మాట్లాడుతూ అడవి మరియు కొండ ప్రాంతాలకు నిప్పు పెట్టకూడదని అలాగే చెట్లు నరికి పర్యావరణాన్ని కలుషితం చేయవద్దని తెలియజేశారు.ప్రకృతి మనిషి జీవనానికి ఆధారం.కానీ చెట్లను విపరీతంగా నరికివేయడం వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతింటోంది.అడవులు తగ్గిపోవడం,గాలి కాలుష్యం పెరగడం,వాతావరణ మార్పులు వంటి సమస్యలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి.పర్యావరణాన్ని కాపాడాలంటే చెట్లను నరికి వేయడం తగ్గించి,మరిన్ని మొక్కలు నాటడం అవసరమన్నారు.ప్రతి ఒక్కరూ ప్రకృతిని సంరక్షించే బాధ్యత తీసుకుంటేనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించగలమన్నారు. ఈ కార్యక్రమంలో నేరణికి వెస్ట్ ఇంచార్జ్ బిట్ ఆఫీసర్ విమల్ కుమార్,నేరణికి ఈస్ట్ బిట్ ఆఫీసర్ బాలకృష్ణ, దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ వీర నాగప్ప,టీడీపీ జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ మల్లికార్జున,గిరప్ప,పోస్ట్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా తుగ్గలి నందు దేశపు ఎద్దుల రాతి దూలము పోటీలు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రమైన తుగ్గలి నందు ఉమ్మడి గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి ల సహాయ సహకారాలతో 28వ తేదీ శనివారం రోజున గ్రామ పెద్దల సమక్షంలో దేశపు ఎద్దుల బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి తుగ్గలి నాగేంద్ర 30000, రెండవ బహుమతి బెస్త ఐస్ మల్లయ్య 25000,మూడవ బహుమతి గుత్తి ఎస్సై సురేష్ 20000, నాలుగవ బహుమతి బెస్త పరుశు రాం 15000, ఐదవ బహుమతి శ్రీఆంజనేయులు 10000, ఆరవ బహుమతి తుగ్గలి ట్రాక్టర్ యూనియన్ 5000 రూపాయల నగదు బహుమతులను అందజేయనున్నారు.ఆసక్తిగల వృషభ యజమానులు 28వ తేదీ ఉదయం 8 గంటల లోపు 9959491416, 9603310110 నంబర్లను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలియజేశారు.

## సమస్త ప్రాణం కోటికి నీరు ప్రాణదారం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



అంతర్జాతీయ నీటి దినోత్సవం మార్చి 22.ను పురస్కరించుకొని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వెల్దండ మండలంలో ఉన్నటువంటి మోడల్ స్కూల్ నుండి రైతు వేదిక వరకు విద్యార్థులు,ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు అందరూ కలిసి నినాదాలు, ప్లకార్డ్స్ పట్టుకొని, ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూగర్భ జల శాఖ అధికారిని దివ్య జ్యోతి గారు మాట్లాడుతూ నేటి ప్రాముఖ్యత, దాని సంరక్షణ పై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా మార్చి 22న ప్రపంచ జల దినోత్సవం గా నిర్వహిస్తారు. ప్రపంచవ్యాప్తంగా నీటికి సంబంధించిన సమస్యలను గుర్తించడంతో పాటు నీరు, పారిశుద్ధ్య సంక్షోభాన్ని వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టడం ఈరోజు ముఖ్య ఉద్దేశం. భూగర్భ జలాలను పెంచుకోవడానికి మన వంతు కృషి చేయాలి, అడవుల్ని పెంచడం,నదుల అనుసంధానం ద్వారా ఆనకట్టల నిర్మాణం,చెరువులు కాపాడుకోవడం, కాలుష్యాన్ని తగ్గించడం లాంటి చర్యలు భూగర్భ జలాల పతనాన్ని కొంతమేర ఆపుతాయి. భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత అని చెప్పడం జరిగింది. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ సమస్త ప్రాణం కోటికి నీరు ప్రాణాధారం. ప్రకృతిలో లభించే అతి ముఖ్యమైన సహజ వనరులలో ఇది ఒకటి. మానవ ఆరోగ్యం, వ్యవసాయం ,పరిశ్రమలు, పర్యావరణ వ్యవస్థల సమతౌల్యానికి ఇది అత్యంత ఆవశ్యకం. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న నీటి కొరత,కాలుష్యం, దుర్వినియోగం లాంటివి భూమి స్థిరత్వానికి తీవ్రముప్పును కలిగిస్తున్నాయి అని పేర్కొనడం జరిగింది.వెల్దండ గ్రామ సర్పంచ్ ఎం.యాదమ్మ మాట్లాడుతూ మనభూమి మీద మూడు వంతులు నీరు ఉన్న, అందులో 97% సముద్రపు ఉప్పు నీరే. మిగతా మూడు శాతం మాత్రమే మంచినీరు. నీటి పారుదల శాఖ అధికారి మాట్లాడుతూ రైతులు తమ పొలాలలో ఇంకుడు గుంతలు, చిన్నపాటి చెరువులు నిర్మించుకోవాలి వాలుకు అడ్డంగా కాంటూర్ కందకాలు తవ్వి నీటిని భూమిలోకి ఇంకేటట్లు చేసుకోవాలి అని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన చేయించి భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత కాబట్టి అందరి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. భూగర్భ జలాల గురించి విద్యార్థులు డ్రాయింగ్ ఉపన్యాసం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు, మెమోరాండాలు అందించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను, అతిథులను రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ చిన్నమ్మ తామస్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్స్, జిల్లా అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీ,గ్రామ వార్డు మెంబర్లు, అధికారులు, హెల్త్ ఆఫీసర్, ఆర్డీఎస్ సిబ్బంది శ్రీలక్ష్మి,అరుణ, ఎడ్విన్, తోట కన్నన్ కుమార్, బి రమేష్, అనకొండ రాజశేఖర్, ముబిన్, స్కూల్ విద్యార్థులు, గ్రామ ప్రజలు, పారిశుద్ధ్య కార్మికులు,పాల్గొన్నారు.

## 13 నూతన అంబులెన్సుల కొనుగోలుకు దరఖాస్తులు ఆహ్వానం.

**జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా కొనుగోలు కమిటీ చైర్మన్ తిరుమాని శ్రీ పూజ**

**ఉదయం న్యూస్ పాడేరు మార్చ్ 24:**



అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా రోగులకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకొని జాయింట్ కలెక్టర్ మరియు చైర్మన్ జిల్లా కొనుగోలు కమిటీ వారి ఆదేశాల మేరకు జిల్లాలోని గిరిజన ప్రాంతాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం కొరకు నీతి ఆయోగ్ నిధుల ద్వారా సుమారు 1.50 కోట్ల రూపాయలు కేటాయించి 13 నూతన అంబులెన్సులను కొనుగోలు చేయనున్నారని తెలిపారు. "ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకమైన పద్ధతిలో ఈ టెండర్ ప్రక్రియ నిర్వహించబడుతుందని. అర్హత కలిగిన ఏజెన్సీలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఆసక్తి గల సంస్థలు లేదా సరఫరాదారులు టెండర్ నిబంధనలు మరియు పూర్తి వివరాల కోసం అధికారిక అల్లూరి జిల్లా వెబ్ సైట్ ను సందర్శించి పూర్తి నోటిఫికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలియజేశారు. ప్రభుత్వ ఎన్.ఐ.సి పోర్టల్‌లో టెండర్ షెడ్యూల్ మరియు సాంకేతిక వివరాలు అందుబాటులో ఉంచబడ్డాయని తెలుపుతూ ఇతర సందేహాల కోసం పాడేరులోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు అన్నారు.

## మైదుకూరు రామాలయంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మైదుకూరు

**కడప బ్యూరో (మైదుకూరు) ఉదయం ప్రతినిధి**

పట్టణంలోని 16వ వార్డులో గల శ్రీ రామాలయంలో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమంలో మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎమ్మెల్యే గారు ఆశీర్వాదాలు పొందారు.మూడు రోజులపాటు జరుగుతున్న ఈ మహోత్సవంలో భాగంగా గణపతి, సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చిన్న మరియు 16వ వార్డు కౌన్సిలర్ బి ఎన్ నాగేశ్వరి గారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.





## మార్చి 28న మందకృష్ణ మాదిగ గా రాక -- భారీగా విజయవంతం చేద్దాం: ఎమ్మార్పీఎస్ పిలుపు



కర్నూలు జిల్లా, పత్తికొండ నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, బుక్కపురం గ్రామంలో మార్చి 28వ తేదీన జరుగనున్న లిడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణలికార్యక్రమాన్ని చరిత్రాత్మకంగా మార్చాలని ఎమ్మార్పీఎస్ పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గచేశారు విచ్చేయనుండగా, ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద వాల్ పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల అధ్యక్షులు కెంచప్ప, దేవప్పల ఆధ్వర్యంలో జరిగింది.నియోజకవర్గ కో-ఇన్‌చార్జి మల్లికార్జున అధ్యక్షతన వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో లిఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జి దుమ్ము వెంకటేశ్వర్లు మాదిగ పాల్గొని మాట్లాడారు.వారు మాట్లాడుతూ ---అంబేద్కర్ గారి సేవలు శాశ్వతం -- ఆయన మార్గమే మన దారిమందకృష్ణ మాదిగ రాక కర్నూలు జిల్లాకు గౌరవంఅని పేర్కొన్నారు.మార్చి 28న జరిగే ఈ మహా కార్యక్రమానికి జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం నుంచి భారీగా తరలిరండి -- కార్యక్రమాన్ని విజయవంతం చేయండి ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పకీరప్ప, మండల నాయకులు శేషగిరి, వెంకటేష్, పల్లి ఈరన్న, కల్లప్ప, నగేష్, నాగేంద్ర, వీరేష్, మల్లయ్య, రాజు, దేవేంద్ర, మృత్యుంజయ, మంగన్న, రమేష్, మహేష్, ఉసేని, పతి, గాదిలింగ తదితరులు పాల్గొన్నారు.

# జూరాల ప్రాజెక్టు ఆయకట్టుకు క్రాఫ్ హాలిడే.

**పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఆయకట్టుకు సాగునీటితో జలకళ.**

**ఉదయం న్యూస్ వనపర్తి.**



తెలంగాణ ఉద్యమం తర్వాతనే సాగునీటి ప్రాజెక్టులకు మోక్షం.సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలోని గుడిపల్లి రిజర్వాయర్ ను రైతులతో కలిసి సందర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కామెంట్స్..కల్వకుర్తి పరిధిలో పంటలకు మరో నలభై ఐదు రోజులు నీళ్లు ఇవ్వాల్సి ఉంటుంది..శ్రీశైలం నీటిని చుక్క చుక్క సద్వినియోగం చేసుకోవాలి.అన్ని ప్రాంతాలకు సమానంగా నీళ్ళు ఇవ్వాలి..కల్వకుర్తి మోటర్ లతో 240 రోజులపాటు నీటిని పంపింగ్ చేయొచ్చు...పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను అదే లెవెల్ లో చేపట్టినంశ్రీశైలం లో బురద వచ్చే వరకు నీటిని తోడే అవకాశం ఉంటుంది..డెడ్ స్టోరేజ్ వరకు నీటిని పంపింగ్ చేయవచ్చు..పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ జూరాల వద్ద చేపడితే నీటిని పంపింగ్ చేయలేం..శ్రీశైలం నుండి నలభై ఐదు రోజుల్లో తొంభై టీ ఏం సి లు ఎత్తి పోయవచ్చు..నీళ్ళు లేని చోట పాలమూరు సోర్స్ పెట్టమని అంటారునీళ్ళు వున్న శ్రీశైలం ను ఆంధ్రాకు ధార దత్తం చేయడానికి అలా మాట్లాడుతారు..కల్వకుర్తి పంపింగ్ ఇవ్వాల్టి కి కొనసాగుతుంది.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ నుండి కూడా మార్చి ఆఖరు వరకు పంపింగ్ చేయొచ్చు..పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను పడావు పెట్టింది ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడం లక్ష్యంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు శ్రీకారం. మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ అసంపూర్తిగా ఉన్న కె.ఎల్. ఐ ప్రాజెక్ట్ పథకానికి 3వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఎలక్ట్రో మెకానికల్ వర్క్స్ టన్నులు,కాల్వలు,పవర్ లైన్స్,సర్జ్‌ఫుల్,పంపు హౌజులు,మోటార్స్ పూర్తి చేసి 4లక్షల ఎకరాలకు సాగు నీళ్లు మరియు కాల్వల ద్వారా,భూగర్భ జలాలు ద్వారా మరో లక్ష ఎకరాలకు మొత్తం 5లక్షల ఎకరాలకు సాగు నీళ్లు అందించారని అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మిగిలిన 35లక్షల ఎకరాల కు సాగు నీళ్లు అందించి రైతులను రాజులను చేయాలన్న సంకల్పంతో కె.సి.ఆర్ నీటి లభ్యత ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు దగ్గర పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని నిరంజన్ రెడ్డి అన్నారు. 90శాతం పూర్తి అయిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును తట్టెడు మట్టి తీయకుండా పడావు పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని విమర్శించారు. 27వేల ఎకరాల భూసేకరణ జరిపి 32వేలకోట్ల ఖర్చు చేసి 27వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లించి నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. కేవలం 1000కోట్లు ఖర్చు చేసి 10శాతం పనులు పూర్తి చేయకుండా కాంగ్రెస్ నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. పాలమూరు బిడ్డగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పడావు పట్టడమే కాకుండా రేవంత్ దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. నీటి లభ్యత లేని జూరాల దగ్గర పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం చేయాలని చెప్పడం రైతులను మోసం చేయడం కోసమేనని నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్,నందిమల్ల.అశోక్,భీమయ్య,సురేందర్ రెడ్డి,శివరామ్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,రఘుపతి రెడ్డి,వనం.రాములు, పృథ్వీ రాజ్,బి.బాలరాజు,వేణు యాదవ్,తిరుపతయ్య, మాణిక్యం, ధర్మా నాయక్, మురళీ సాగర్,ప్రేమ్ నాథ్ రెడ్డి,నర్యవంశం.గిరి,ఇమ్రాన్,హేమంత్ ముదిరాజ్,స్వాతి హరిబాబు,బాబు నాయక్, తదితరులు ఉన్నారు.

## సిరివెళ్ల పోలీస్ స్టేషన్ సమీపంలో ఘర్షణ జిల్లా ఎస్పీని ఆశ్రయించిన బాధితులు

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



శిరివెళ్ల : మండల కేంద్రంలోని సిరివెళ్ల పోలీస్ స్టేషన్ సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన ఘర్షణ విషయంలో గాయపడ్డ బాధితులు నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో కలిసి అర్జీ ఇచ్చినట్లు బాధితులు నంద్యాల ప్రభుత్వ వైద్యశాలలో తెలిపారు.ఆళ్లగడ్డ మండలం బాచపల్లి గ్రామానికి చెందిన వంకెళ్ల పుల్లమ్మను అమే కుమారులను సంటోల్ల లింగమయ్య సంటోల్ల రామలింగం సంటోల్ల భాస్కర్ సంటోల్ల నవీన్ కిట్టు సంటోల్ల బుజ్జి పాములేటి సంటోల్ల జయమ్మ సంటోల్ల రోజా, సంటోల్ల నిర్మల, చంటోళ్ల నాగలక్ష్మి, అనసూయ, ఒంకెళ్ళ లింగమ్మ తదితరులు దాడి చేసి గాయపరిచి బెదిర చగా సిరివెళ్ల పోలీసులు నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు పేర్కొన్నారు. ఇద్దరు కుమారులు శిరివెళ్ల మండలం ఇసుకపల్లె గ్రామంలో ఒకే ఇంట్లో వివాహం చేసుకున్నారని తన కుమారులకు కోడళ్ళకు మనస్పర్ధలు వచ్చి సోమవారం సాయంత్రం సిరివెళ్ల పోలీస్ స్టేషన్లో పంచాయతీ ఉందని మాకు సిరివెళ్ల పోలీసులు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా తన ఇద్దరు కుమారులతో పాటు సిరివెళ్ల పోలీస్ స్టేషన్ కు వెళ్లినట్లు ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో వివరించారు. సిరివెళ్ల పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఒకపక్క వివరాలు అడుగుతుండగానే మరోపక్క దాడికి ప్రయత్నించారని అన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డిని పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి ఆహ్వానించిన బి.కోడూరు మండలం,గుంతపల్లి గ్రామవాస్తవ్యులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గం, బి.కోడూరు మండలం, గుంతపల్లి గ్రామంలో నిర్వహించనున్న శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని మంగళవారం ఆహ్వానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తిప్పలూరు రామ్మోహన్ రెడ్డి, చంద్ర ఓబుల్ రెడ్డి, ఓబులరెడ్డి రమణారెడ్డి, అరవ శ్రీనివాసులు రెడ్డి, మాచుపల్లి కృష్ణా రెడ్డి, బిజివేముల చంద్రశేఖర్ రెడ్డి, బోవిళ్ళ నరసింహ రెడ్డి, కమలకూరు రామకృష్ణా రెడ్డి, సిమెంట్ సుబ్బారెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, బ్రహ్మదండు శ్రీనివాసులు, పఠాన్ మౌలాలి, కడప పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షుడు జహంగీర్ భాషా , తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వేగవంతం చేయాలి :

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు మరియు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం ఏర్పాట్లను వేగవంతం చేయాలని టిటిడి జెఈవో శ్రీ వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పనులు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులను పరిశీలించి, అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెఈవో అధికారులతో కలిసి శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయం ముందు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంటశాల, ముడి సరుకులు నిల్వ ఉంచే షెడ్లను పరిశీలించి, సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా భక్తులకు అన్నప్రదాలు పంపిణీ చేసేందుకు వీలుగా టేబులు, కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయంలోను, యాగశాలలో మరమత్తు పనులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. టిటిడి స్థానిక ఆలయాల్లో ఏ విధంగా అయితే శ్రీవారి సేవకుల సేవలు వినియోగించుకుంటున్నారో అదేవిధంగా ఒంటిమిట్ట కోదండరామస్వామివారి ఆలయంలో వినియోగించుకోవాలని సూచించారు. ఆలయ ప్రాంగణం సమీపంలో ఫోటో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాల వేదికను పరిశీలించారు. అనంతరం కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. భక్తులకు తలంబ్రాలు, అన్నప్రసాదాలు అందించే 17 కౌంటర్లు, ప్రవేశ, నిష్క్రమణ గేట్లను పరిశీలించారు. కల్యాణ వేదిక ప్రాంగణంలోని వసతి సముదాయం వద్ద ఉన్న జల ప్రసాదమును వినియోగంలోకి తీసుకురావాలన్నారు. కల్యాణ వేదికకు నలువైపులా పచ్చదనానికి ప్రాముఖ్యత ఇచ్చేలా తీర్చిదిద్దాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు రోడ్డు ఇరువైపుల మొక్కలు పెంచాలని సూచించారు. కళ్యాణ వేదిక వద్ద విఐపిలు బస చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలన్నారు. కల్యాణ వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసే తాత్కాలిక వంటశాల స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.

# మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ అవగాహన కార్యక్రమం

**మద్దికేర:ఉదయం న్యూస్:**



మద్దికేర మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ రఘురామిరెడ్డి,వైద్యాధికారులు డాక్టర్ శ్రీలక్ష్మి,డాక్టర్ రాగిణి ల ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ బుధవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మాట్లాడుతూ క్షయ ఒక అంటువ్యాధి అని,క్షయ రోగి దగ్గినప్పుడు,తుమ్మినప్పుడు క్షయ క్రిములు గాలి ద్వారా ఇతరులకు వ్యాపిస్తాయని,రెండు వారాలకు మించి దగ్గు ఉండడం జ్వరం ఉన్నచో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని, క్షయ నిర్ధారణ పరీక్షలు,చికిత్స ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా లభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి జిలాని,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రష్యా పర్యటనకు: మోదీ

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



ప్రధానమంత్రి త్వరలో రష్యా పర్యటనకు మోదీ
ఈ ఏడాది ప్రధాని నరేంద్ర మోదీ రష్యాలో పర్యటించనున్నారని, ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ వెల్లడించారు. ఆయన పర్యటన కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. ఇండియా, రష్యా మధ్య జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో లావ్రోవ్ మాట్లాడుతూ. రెండు దేశాల మధ్య కాల పరీక్షకు నిలిచిన స్నేహమని కొనియాడారు. గతేడాది డిసెంబర్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ రెండు రోజుల పాటు ఇండియాలో పర్యటించిన సంగతి తెలిసిందే.

# కోహెడ పుణ్యక్షేత్రాన కొలువుదీరిన అయ్యప్ప స్వామి: మణికంఠుని దివ్య ధామం

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కోహెడ గ్రామంలో భక్తితో అడుగువేసి ముక్తిని పొందే మార్గం మన అయ్యప్ప స్వామి ఆలయం.
మాలాధారుల దీక్ష, ప్రముఖుల ప్రోత్సాహం, గ్రామస్తుల కృషితో కోహెడ గ్రామంలో వెలిసిన ఆ శబరీశుని మందిరం భక్తకోటికి ఆధ్యాత్మిక నిలయం.
ధర్మశాస్తా దీవెనలు మనందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ లక్ష్యం గొప్పదైతే దైవమే తోడై వస్తారు.
మాలాధారుల సంకల్పం నెరవేరిన వేళ, కోహెడ మంగళ నామాలతో మారుమ్రోగుతున్న వేళ ఆలయ నిర్మాణంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ స్వామి వారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షిస్తూ స్వామియే శరణం అయ్యప్ప.
కోహెడ గ్రామ చరిత్రలో ఒక మధుర ఘట్టం..అందరి సహకారంతో, నిష్ఠతో నిర్మితమైన శ్రీ అయ్యప్ప స్వామి వారి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం కనుల పండుగగా జరిగింది.

# హామీల అమలులో "కూటమి" చిత్తశుద్ధేది ?

## పిఆర్సీ అమలు, బకాయిల చెల్లింపులో జాప్యమెందుకు !

## రిలే దీక్షలో యుటిఎఫ్ నేత మాదన విజయ కుమార్, జేఏసీ నేత నరసింహారెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీల అమలులో చిత్తశుద్ధి లేదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్, ఏపీ జెఎసి బద్వేలు తాలూకా కన్వీనర్ నరసింహారెడ్డి విమర్శించారు.
మంగళవారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పిఆర్సీని అమలు చేయాలని, ఆర్థిక బకాయిలను తక్షణం చెల్లించాలని, పెండింగ్ డిఏ లను విడుదల చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం తాలూకా కేంద్రాలలో రిలే దీక్షల కార్యక్రమంలో భాగంగా బద్వేలులోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.

ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, ఏపీ జెఏసి బద్వేలు తాలూకా చైర్మన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఉద్యోగ ఉపాధ్యాయులకు అనేక హామీలనిచ్చిన కూటమి ప్రభుత్వం మాట తప్పిందన్నారు. అధికారం చేపట్టగానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని, ఆర్థిక బకాయిలను రోడ్ మ్యాప్ ప్రకటించి ఆరు నెలలలోగా చెల్లిస్తామని, పెండింగ్ డిఏ లను విడుదల చేస్తామని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ఆర్భాటంగా హామీలిచ్చారన్నారు. కూటమి నేతల మాటలు నిజమని నమ్మి కూటమి ప్రభుత్వం గద్దెనెక్కడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరిస్తే ఉద్యోగుల అండదండలతో గద్దెనెక్కిన కూటమి పెద్దలు ఉద్యోగుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. పిఆర్సీ గడువు ముగిసి ఇప్పటికే మూడేళ్లు కావస్తున్నదని, కనీసం ప్రభుత్వం పిఆర్సీ కమిషన్ ను నియమించేందుకు ప్రయత్నించడం లేదని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వ హయంలో నియమించిన పిఆర్సీ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ రాజీనామా చేసి ఏడాదిన్నర కాలం కావస్తున్నా పిఆర్సీ చైర్మన్ ను నియమించేందుకు మీనమేషాలు లెక్కిస్తున్నదని విమర్శించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలలో కేవలం 8500 కోట్ల రూపాయలను మాత్రమే చెల్లించి, బకాయిలన్నింటినీ చెల్లించామని ప్రకటనలు చేస్తున్నారన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన మిగతా 30 వేల కోట్ల బకాయిల సంగతేంటని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. డిఏలు చెల్లించకపోతే ఉద్యోగులు ఎలా జీవిస్తారని ప్రతిపక్ష హోదాలో అప్పటి ప్రభుత్వాన్ని నిలదీసిన కూటమి పాలకులు మూడు డీఏలను పెండింగ్ లో ఉంచిన సంగతి మర్చిపోయారా అని నిలదీశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు, పాత పెన్షన్ అమలు విధానంపై ఈ రెండేళ్ల కాలంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని పదేపదే ప్రకటించుకుంటున్న కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రభుత్వంలో, ప్రజలలో భాగమనే విషయాన్ని మరిచినట్టున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 12వ పిఆర్సీని ఏర్పాటు చేయడంతో పాటు పిఆర్సీ అమలయ్యే వరకు 29 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని, ఆర్థిక బకాయిలతో పాటు పెండింగ్ డిఏలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏప్రిల్ 1, 2 తేదీలలో జిల్లా కేంద్రంలో, ఏప్రిల్ 15 నుండి 19 వరకు రాష్ట్ర కేంద్రంలో రిలే దీక్షలను చేపడతామని, అప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే ఏప్రిల్ 28 తేదీ ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహించి సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

యుటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.ఓబుల్ రెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ తాలూకా ప్రధాన కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్ర, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, కెవిపిఎస్

# హెచ్పివి వ్యాక్సిన్ పై ప్రజలకు అవగాహన... డిప్యూటీ డిఎంహెచ్ఓ రఘురామిరెడ్డి

**మద్దికేర:ఉదయం న్యూస్:**



మద్దికేర మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం 14 సంవత్సరాలు పూర్తయిన బాలికలకు మరియు వారి కుటుంబ సభ్యులకు డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ రఘురాం రెడ్డి హెచ్పివి వ్యాక్సిన్ పై మంగళవారం రోజున అవగాహన కలిగించారు. అనంతరం మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నుండి రక్షించడానికి హెచ్పివి వ్యాక్సిన్ దోహదపడుతుందన్నారు. అనంతరం వైద్యాధికారుల ఆధ్వర్యంలో బాలికలకు హెచ్పివి వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీ లక్ష్మి, డాక్టర్ రాగిణి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ,ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మీ,విజయ్ కుమార్, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సరఫరాలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు?

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి గ్యాస్ సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.
సీతారాంపూర్ లోని నిర్మల భారత్ గ్యాస్ ఏజెన్సీ గోదాములో మంగళవారం ఆకస్మిక చేశారు. గృహ వినియోగదారుల, వాణిజ్య పరమైన సిలిండర్ల బుకింగ్, స్టాక్ నిల్వలు, రోజు వారీ సరఫరా తదితర వివరాలు ఆరా తీశారు. రిజిస్టర్లు తనిఖీ చేశారు ఆస్పత్రులకు సరఫరా అవుతున్న సిలిండర్లు, వాణిజ్యప్రమైన, గృహ అవసరాల సిలిండర్ల సరఫరా వివరాలు పరిశీలించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్యాస్ సరఫరా చేయాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించినా, అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహ వినియోగదారులకు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. స్టాక్ నిలువలు, బుకింగ్ సంఖ్య తదితర వివరాలను ఎప్పటికప్పుడు పౌరసరఫరాల శాఖ కార్యాలయానికి తెలియజేయాలని డీలర్లకు సూచించారు.
కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు ఉన్నారు.

# వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు మురహర రెడ్డి ఘనంగా సన్మానించారు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలోని హెచ్.బి.యస్ కాలనీ నందు గల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కె.ఆర్. మురహరి రెడ్డి గారి కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గోనెగండ్ల మండల ఐటి విభాగ అధ్యక్షులు గంజహల్లి ముల్ల రఫీక్ గారు మరియు నరసింహ ఆచారి గారు, పూర్ణ నాయుడు గారు తదితరులు కలిసి కె.ఆర్. మురహరి రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలుసుకొని సన్మానించి, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు తినిపించారు. బిఈ సందర్భంగా కె.ఆర్. మురహరి రెడ్డి గారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం మానవ జీవితానికి మార్గదర్శకమైన విలువలను అందించే గొప్ప కాలమని అన్నారు. ఉపవాస దీక్ష ద్వారా మనస్సు, మనోభావాలు పవిత్రం అవుతాయని, దానం, సేవా భావం ద్వారా సమాజంలో పరస్పర ప్రేమాభిమానాలు పెరుగుతాయని తెలిపారు.

# నేడు ఎంపీడీవో కార్యాలయం నందు సర్పంచులకు సన్మాన కార్యక్రమం

**మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఆర్.రామాంజనమ్మ.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన తుగ్గలిలో గల స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గ్రామ సర్పంచులకు బుధవారం రోజున ఉదయం 11 గంటలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తుగ్గలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఆర్.రామాంజనమ్మ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు సంబంధించిన సర్పంచుల పదవీకాలం మరికొద్ది రోజులలో పూర్తవుతున్న సందర్భంగా వారు నిలిచి గెలిచి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ మండల పరిధిలోని గల 23 గ్రామాల సర్పంచులకు తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్,డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీహరి,మారుతి ప్రసాద్ మరియు పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. కావున ఈ సన్మాన కార్యక్రమానికి మండల పరిధిలోని గల అన్ని గ్రామాల సర్పంచులు పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు తప్పక హాజరు కావాలని ఎంపీపీ రామాంజనమ్మ తెలియజేశారు.

# ఏపీ హైకోర్టు భారీ జాబ్ నోటిఫికేషన్.. పూర్తి వివరాలు తెలుసుకోండి

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఇది శుభవార్త. రాష్ట్ర హైకోర్టు వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా 78 అసిస్టెంట్స్, 50 డేటా ఎంట్రీ ఆపరేటర్స్, 20 ఆఫీస్ సబార్డినేట్, 44 టైపిస్ట్ ఖాళీలతోపాటు తదితర పోస్టులను రెగ్యూలర్ ప్రాతిపాదికన భర్తీ చేయనుంది. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి తేదీ ఏప్రిల్ 19 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తం పోస్టుల సంఖ్య: 300ఖాళీల వివరాలుసీనియర్ సిస్టమ్ ఆఫీసర్: 01సెక్షన్ ఆఫీసర్స్: 05కంప్యూటర్ ఆపరేటర్: 31అసిస్టెంట్ లైబ్రేరియన్: 01లైబ్రేరియన్ గ్రేడ్–××: 01యూడీ స్టెనో గ్రాఫర్: 07అసిస్టెంట్: 78ఎగ్జామినర్: 27టైపిస్ట్: 44కాపీయిస్ట్: 34డేటా ఎంట్రీ ఆపరేటర్: 50స్టెనో గ్రాఫర్: 01ఆఫీస్ సబార్డినేట్: 20అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత విభాగాల్లో గుర్తింపు పొందిన బోర్డు నుంచి 7వ తరగతి/డిగ్రీ/బీటెక్/లా డిగ్రీ/ఎమ్మెల్సీలో ఉత్తీర్ణతతోపాటు టైపింగ్ లేదా షార్ట్‌హ్యాండ్ వంటి టెక్నికల్ అర్హతలు ఉండాలి. ఎంపిక ప్రక్రియ: కంప్యూటర్ ఆధారిత పరీక్ష(సీబీటీ), కొన్ని పోస్టులకు స్కిల్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది. వయో పరిమితి: 01.01.2026 నాటికి 18 ఏళ్ల నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ఎస్టీ/బీసీ/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్లు, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు పదేళ్ల వయో పరిమితి సడలింపు ఉంటుంది. దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారాదరఖాస్తు ప్రారంభం: 30.03.2026 దరఖాస్తు చివరి తేదీ: 19.04.2026.ఏపీ హైకోర్టు రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ కోసం ఇక్కడ క్లిక్ చేయండ
https://aphc.gov.in/docs/notification_1774248554_0.pdf
https://www.instagram.com/reel/DWQRewWDPFr/?igshRMW1ucHdiaDgyNTRzegRR

# తుంగభద్ర నదిపై మేలి గనూరు దగ్గర వరద కాలువ నిర్మించాలి

## కుంభలూరు దగ్గర తుంగభద్ర నదిపై ఆగిపోయిన బ్రిడ్జిని నిర్మించాలి

**కౌతాళం ఉదయం న్యూస్ :**




ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య మాట్లాడుతూ మన మండలంలో ఈ సంవత్సరం అధిక వర్షాల వల్ల రైతులు వేసిన పంటలు పత్తి ,మిరప, వేరుశనగ, ఉ ల్లి ,తదితర పంటలు నేలపాలై, రైతులు పెట్టిన పెట్టు బడులురకా ఇతర ప్రాంతాలకు వలసలు ఈ సంవత్సరం పెరిగిపోయినాయని పేర్కొన్నారు. గతంలో మన మండలంలో ఎల్ఎల్సీ నీళ్ళు పుష్కలంగా రైతులకు సాగునీరు అందేది. రైతులు పిల్లాపాపలతో గ్రామాల్లో సంతోషంగా ఉండేవారు కాలానుగుణంగా కాలువ నీరు చివరి ఆయకట్టుకు అందక రైతులు ఆ భూముల్లో వర్షాధార మీద ఆధారపడి పంటలు పండిస్తున్నారు. కరువు వలసలు నివారణ కొరకు రైతులకు ప్రత్యామ్నాయంగా తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మిస్తే కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలమవుతుందని రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ కీర్తిశేషులు సుబ్బారాయుడు గతంలో అనేకసార్లు ప్రభుత్వాలు దృష్టికి తీసుకుపోయిన ఈ ప్రభుత్వాలకు చీమకుట్టినట్లయినా లేదని వారు అన్నారు. రైతు సంఘం గా అనేకసార్లు ఆందోళనలు, ధర్నాలు ,పాదయాత్రలు చేసి రాజకీయ నాయకులకు, నీటిపారుదల మంత్రులకు, అధికారులకు, ముఖ్యమంత్రులకు చెప్పిన ఈ ప్రభుత్వాలకు చెవికి ఎక్కడం లేదని ఆయన అన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం మండల నాయకులు, నియోజకవర్గం ఇన్చార్జిలు, జిల్లా నాయకులు మండల ప్రజలను దృష్టిలో ఉంచుకొని వరద కాలువ నిర్మించి ఈ ప్రాంతంలో వలసలు, కరువు, ఆత్మహత్యలు నివారించి మండల ప్రజలకు సాగునీరు అందించి కాపాడాలని నాయకులకు, అధికారులకు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బి. ఈరన్న రైతు సంఘం మండల నాయకులు హనుమంతు, నారాయణ, కేశవ స్వామి, నరసప్ప, రామలింగా ,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మార్చి 24 :**



అర్హులైన పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు, సాగుభూమి సాధనకై భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్రవ్యాప్త ఆందోళనా పిలుపులో భాగంగా మంగళవారం పిడుగురాళ్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం తహసిల్దార్ జె. మధుబాబు కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పిడుగురాళ్ల పట్టణ శాఖ కార్యదర్శి షేక్. కరీముల్లా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని ఆయన కోరారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఆర్థిక సహాయం చేయాలని, భూమిలేని నిరుపేదలకు సాగుభూమి పంపిణీ చేయాలని, టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని, బాడుగ ఇళ్లలో ఉండే పేదవారికి ఇంటి అద్దె చెల్లించాలని, జీవో ఎంఎస్ నెంబర్ 23 సడలించాలని, భూమాఫియాను అరికట్టాలని, అర్హులైన వారికి రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని, పట్టణాల్లో, గ్రామాల్లో, దళితవాడల్లో, స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కరీముల్లా కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ కరీముల్లా తో పాటు సిపిఐ ఆదర్శనగర్ శాఖ కార్యదర్శి ఏలే. వెంకటరమణ, పార్టీ సీనియర్ నాయకులు జి. కృష్ణ, పుల్లయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎస్కె నజీర్, మహిళా సమాఖ్య నాయకురాలు జి. వెంకయ్యమ్మ, ఏఐఎస్ఎఫ్ నాయకులు షేక్. నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28వ పత్తికొండకు తరలి రావాలి

**కర్నూలు జిల్లా, పత్తికొండ**




నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, బుక్కపురం గ్రామంలో మార్చి 28వ తేదీన జరుగనున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణకార్యక్రమాన్ని చరిత్రాత్మకంగా మార్చాలని ఎమ్మార్పీఎస్ పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ విచ్చేయనుండగా, ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద వాల్ పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల అధ్యక్షులు కెంచప్ప, దేవప్పల ఆధ్వర్యంలో జరిగింది.నియోజకవర్గ కో-ఇన్‌చార్జి మల్లికార్జున అధ్యక్షతన వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జి దుమ్ము వెంకటేశ్వర్లు మాదిగ గారు పాల్గొని మాట్లాడారు.వారు మాట్లాడుతూ ---అంబేద్కర్ గారి సేవలు శాశ్వతం -- ఆయన మార్గమే మన దారి మందకృష్ణ మాదిగ గారి రాక కర్నూలు జిల్లాకు గౌరవంఅని పేర్కొన్నారు.మార్చి 28న జరిగే ఈ మహా కార్యక్రమానికి జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు.ప్రతి గ్రామం నుంచి భారీగా తరలిరండి -- కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పకీరప్ప, మండల నాయకులు శేషగిరి, వెంకటేష్, పల్లి ఈరన్న, కల్లప్ప, నగేష్, నాగేంద్ర, వీరేష్, మల్లయ్య, రాజు, దేవేంద్ర, మృత్యుంజయ, మంగన్న, రమేష్, మహేష్, ఉసేని, పతి, గాదిలింగ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 28న మందకృష్ణ మాదిగ గారి రాక -- భారీగా విజయవంతం చేద్దాం: ఎమ్మార్పీఎస్ పిలుపు

**కర్నూలు జిల్లా, పత్తికొండ**



నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, బుక్కపురం గ్రామంలో మార్చి 28వ తేదీన జరుగనున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని చరిత్రాత్మకంగా మార్చాలని ఎమ్మార్పీఎస్ పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారు విచ్చేయనుండగా, ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద వాల్ పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల అధ్యక్షులు కెంచప్ప, దేవప్పల ఆధ్వర్యంలో జరిగింది.నియోజకవర్గ కో-ఇన్‌చార్జి మల్లికార్జున అధ్యక్షతన వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జి దుమ్ము వెంకటేశ్వర్లు మాదిగ గారు పాల్గొని మాట్లాడారు.వారు మాట్లాడుతూ --- అంబేద్కర్ గారి సేవలు శాశ్వతం -- ఆయన మార్గమే మన దా మందకృష్ణ మాదిగ గారి రాక కర్నూలు జిల్లాకు గౌరవంఅని పేర్కొన్నారు.మార్చి 28న జరిగే ఈ మహా కార్యక్రమానికి జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం నుంచి భారీగా తరలిరండి -- కార్యక్రమాన్ని విజయవంతం చేయండిఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పకీరప్ప, మండల నాయకులు శేషగిరి, వెంకటేష్, పల్లి ఈరన్న, కల్లప్ప, నగేష్, నాగేంద్ర, వీరేష్, మల్లయ్య, రాజు, దేవేంద్ర, మృత్యుంజయ, మంగన్న, రమేష్, మహేష్, ఉసేని, పతి, గాదిలింగ తదితరులు పాల్గొన్నారు.జై భీమ్ ?


# బుడగ జంగాల కాలనీ బాధితులకు మెరుగైన వైద్యం అందించండి: మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశం.

**నంద్యాల మార్చి 24:- ఉదయం న్యూస్ ప్రతినిధి**

నంద్యాల పట్టణంలోని వైయస్సార్ నగర్ బుడగ జంగాల కాలనీలో నిన్న రాత్రి చోటుచేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటన చాలా బాధాకరమని రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు . ప్రస్తుతం నెల్లూరు జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి ఫరూక్ ఘటన గురించి తెలిసిన వెంటనే అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి ఫరూక్ అధికారులను ఆదేశించారు. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గారితో ఫోన్ లో మాట్లాడిన మంత్రి ఫరూక్ ఘటన తీవ్రతను అడిగి తెలుసుకొని, బాధితులకు అవసరమైన అన్ని సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు విధుల్లో ఉన్న వైద్యులతో మాట్లాడి, చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ గారు మాట్లాడుతూ బాధితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. "ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది. ఎవరికీ ఎటువంటి ప్రాణాపాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం," అని తెలిపారు . తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు వెంటనే స్పందించి, బాధితులకు అవసరమైన సదుపాయాలను కల్పించాలని మరియు వారికి ధైర్యం చెప్పాలని మంత్రి ఫరూక్ సూచించారు. ప్రజారోగ్యం విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.ం

## మైనింగ్ శాఖపై ప్రజా భవన్ లో అఖిలపక్ష ఐక్యవేదిక ఫిర్యాదు.......

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి లో ఉన్న గుట్టలు అడవులు కాపాడండి......
సీ.ఎం ప్రజావాణిలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి గారికి వినతిపత్రం అందజేసిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు. డా" సతీష్ యాదవ్.
ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ, రెండు సంవత్సరాలుగా వనపర్తి లోని గుట్టలను తవ్వుతున్న అక్రమార్కులకు అండదండలు అందిస్తూ కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు కోట్లలో సంపాదిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని, లేకుంటే వనపర్తి పేరు మార్చాలని ఎందుకంటే కొండలు, అడవులు ఉన్నాయి కాబట్టి వనపర్తి పేరు వచ్చిందని, అంతేగాక గుట్టలు ఉంటే ఋతుపవనాలను ఆకర్షించి వర్షాలు పడతాయని లేకుంటే వనపర్తి ఎడారి అవుతుందని అరికట్టాల్సిన అవసరం అధికారులకు ఉందని తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమంలో డా" సతీష్ యాదవ్, బీ.ఎస్పి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మైబూస్, గోపాల్ రావు, బాలస్వామి, శేఖర్ నాయక్, ఎంఐఎం నాయకులు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వామ్యులు కావాలి

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బోయిన్ పల్లి మండలం కొదురుపాక పీహెచ్ సీలో ప్రపంచ టీబీ నివారణ దినోత్సవం**

**పేషెంట్లకు పోషకాహార కిట్ల పంపిణీ**

**ఉత్తమ వైద్య సేవలు అందించిన వైద్యులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేత**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఉదయం న్యూస్,**




మార్చి 24 :టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.ప్రపంచ టీబీ నివారణ దినోత్సవాన్ని బోయిన్ పల్లి మండలం కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ)లో మంగళవారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా 15 మంది టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు పంపిణీ చేశారు. అలాగే టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించిన 20 గ్రామాల కార్యదర్శులు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు, ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించి, శాలువాతో సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొబైల్ ఎక్స్ రే యంత్రం ద్వారా జిల్లాలోని 42 గ్రామాల్లో మొత్తం 100 రోజుల్లో చేయనున్న వ్యాధి నిర్ధారణ పరీక్షల ప్రోగ్రామ్ ను కలెక్టర్ ప్రారంభించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. టీబీ నివారణ దినోత్సవం సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేశారు.కలెక్టర్ మాట్లాడారు. " ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక "లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వ తేదీ వరకు అన్ని శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులతో సేవలు అందిస్తున్నామని వివరించారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు సైతం వైద్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు.
" టీబీ ముక్త్ భారత్ అభియాన్ " లో భాగంగా జిల్లాలో టీబీ నిర్ధారణ ఆరోగ్య పరీక్షలు మొబైల్ వాహనం, ఎక్స్ రే యంత్రం ద్వారా ప్రణాళిక ప్రకారం చేస్తారని, మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. మెరుగైన వైద్య సేవల కోసం జిల్లా, ఇతర ఆసుపత్రులకు తరలించి వైద్యం అందించాలని సూచించారు. టీబీ బాధితులకు ప్రతి నెలా రూ. వెయ్యి ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తున్నదని వెల్లడించారు. పేషెంట్లు కచ్చితంగా మందులు వాడుతూ.. పోషకాహారం తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 360 మందికి పోషకాహార కిట్లు పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిత, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్ర బాబు, వైద్యులు శంకర్, సత్యనారాయణ, ఆనంద్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ రేణు ప్రియాంక, రాజు కుమార్, తహసీల్దార్ నారాయణ రెడ్డి, సర్పంచ్ కే మంజుల, ఎంపీఓ శ్రీధర్, టీబీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించినటువంటి శ్రీధర్ రెడ్డి అనే ఉపాధ్యాయుడుని సస్పెండ్ చేయాలి

**విచారణ కు వచ్చిన డిప్యూటీ డి ఈ ఒ తో వాగ్వాదం దిగిన ఐక్య విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**




. ఎమ్మిగనూరు పట్టణం ఎస్ ఎన్ ఎస్ స్కూల్ లో కులం పేరుతో దూషించినటువంటి ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు శ్రీధర్ రెడ్డి ని విధులు నుంచి తొలగించాలి అని ఐక్య విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు శేఖర్, ఆఫ్రిది, ఉదయ్, ఖదీర్, రఘు, రహిమాన్, ఖాజా ఆధ్వర్యంలో డిప్యూటీ డి ఈ ఒ రాజేంద్ర ప్రసాద్ గారికి వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండగ సందర్బంగా స్కూల్ లో కొంతమంది ముస్లిం విద్యార్థులు తలకి టోపీ ధరించి వస్తున్నారు అలాంటి విద్యార్థులను అదే స్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు శ్రీధర్ రెడ్డి తలకి ధరించినా టోపీ ని తొలగించాలి అని విద్యార్థులను కులం పేరు తో దుషిస్తూ, భూతులు తిడుతూ భయభ్రాంతులు గురిచేస్తున్నాడు. ఈ విషయం పై మత పెద్దలు వచ్చి ఉపాధ్యాయుడు ని మందలించడం జరిగింది. కానీ మరుసటి రోజే యాదవిధిగా విద్యార్థులను తలకి ధరించినా టోపీ ని తీయాలి అని పదే పదే ఒత్తిడి చేయడం తో విద్యార్థులు విద్యార్థి సంఘాల దృష్టి కి తీసుకొని రావడం తో ఆర్ పి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘము తరుపున పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేయగా విద్య శాఖ కమీషనర్ గారు తీవ్రంగా స్పందించి మూడు రోజులలో విచారణ చేయాలి అని డి ఈ ఒ గారికి ఆదేశించగా వారు డిప్యూటీ డి ఈ ఒ గారికి విచారణ అధికారిగా నియమించడం తో వారు ఈరోజు విచారణకి రాగ విచారణలో భాగంగా స్కూల్లో చదువుతున్న తొమ్మిది, ఎనిమిది తరగతి ముస్లిమ్స్ విద్యార్థులు ను వేధిస్తున్న ఉపాధ్యాయుడు శ్రీధర్ రెడ్డి పై లికిత పూర్వకంగా వినతిపత్రం రాసి ఇవ్వడం జరిగింది. అలాగే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం ని డిప్యూటీ డి ఈ ఒ గారికి అందచేసి సమగ్రమైన విచారణ చేసి ఉపాధ్యాయుడు శ్రీధర్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలి అని లేనిపక్షం లో విద్య శాఖ మంత్రి నారా లోకేష్ గారికి ద్రుష్టి కి తీసుకెళ్తామని అని హేచ్చరించారు . అనంతరం డిప్యూటీ డి ఈ ఒ గారు విచారణ చేసి జిల్లా విద్య శాఖ అధికారులకు రిపోర్ట్ రాసి పంపిస్తాము అని అలాగే విద్యార్థులకు న్యాయం చేస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం నాయకులు బాబా,అసద్,సందీప్, ప్రదీప్, విష్ణు తదితరులు పాల్గున్నారు

# ప్రజా సంక్షేమమే పరమావధిగా ముందుకెళ్లడమే ఆయన లక్ష్యం

**ఉదయం న్యూస్ వనపర్తి**



పలు అభివృద్ధి అంశాలను శాసనసభ దృష్టికి తీసుకువచ్చినశాసనసభ్యులు శ్రీ తూడి మేఘారెడ్డివనపర్తి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలన్న సంకల్పమే పరమావధిగా భావించి ప్రతిక్షణం అభివృద్ధి ఆలోచనలతోనే ముందుకు సాగుతున్నారు వనపర్తి శాసనసభ్యులు శ్రీ తూడి మేఘారెడ్డి ఈ క్రమంలో మంగళవారం ఎమ్మెల్యే పలు అభివృద్ధి అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించారువనపర్తి నియోజకవర్గంలో హ్యుఎ ప్రాజెక్టు ద్వారా పలు రహదారుల అభివృద్ధి కోసం రూ. 400 కోట్లతో టెండర్లు పిలిచినందుకు ధన్యవాదాలు తెలియజేశారుఇందులో భాగంగా వనపర్తి గోపాల్పేట్ బిజినపల్లివనపర్తి ఖిల్లా ఘణపురం మొల్గరవనపర్తి కొత్తకోట నాలుగు లైన్ల రహదారి వనపర్తి పట్టణ శివారు, రోడ్డు వైన్డింగ్ కు సంబంధించిన డ్రైనేజీల నిర్మాణం కోసం 25 కోట్లు మంజూరు చేయాలని కోరారుఅలాగే పెబ్బేరుమున్సిపాలిటీ కోసం మరో 5 కోట్లు మంజూరుచేసేందుకు ప్రపోజల్సు ఇచ్చినట్లు ఎమ్మెల్యే శాసనసభ్యులు తీసుకొచ్చారువనపర్తి నుంచి పెబ్బేరు మున్సిపాలిటీకి ఉన్న 20 కిలోమీటర్ల పొడవున్న రహదారిని నాలుగు లైన్ల రహదారిగా మార్చాలని ఆ రహదారి కర్నూలుకు లింక్ అయి ఉండటం వల్ల హెవీ ట్రాఫిక్ ఉంటుందని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను సంబంధిత మంత్రులకు సమర్పించినట్లు ఆయన చెప్పారువనపర్తి జిల్లా కేంద్రంలో =చీదీ సంబంధించి వాజ కార్యాలయం నిర్మాణం చేపట్టేందుకు సంబంధించిన నివేదికలను మంత్రిగారికి అందించినట్లు అందుకు సంబంధించింది మంజూరి చేయవలసిందిగా ఎమ్మెల్యే కోరారు



# కలెక్టర్ నిధులతో ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**నంద్యాల, మార్చి 24:- ఉదయం న్యూస్ ప్రతినిధి**

లారీ డ్రైవర్లకు శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉండేలా జిల్లా పరిపాలన ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు, నంద్యాల పట్టణంలోని విజయ పాల డైరీ సమీపంలో రూ. 2.40 లక్షల వ్యయంతో, గంటకు 1000 లీటర్ల సామర్థ్యం గల ఆధునిక ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి మంగళవారం ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత జనవరి 31న లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు డ్రైవర్లు శుద్ధమైన తాగునీటి అవసరాన్ని తన దృష్టికి తీసుకువచ్చారని గుర్తుచేశారు. వారి అవసరాన్ని ప్రాధాన్యంగా తీసుకుని తక్షణమే ఆర్ఓ ప్లాంట్ మంజూరు చేసి, నిర్ణీత గడువులో పూర్తి చేయించడం జరిగిందన్నారు. ఈ ఆర్ఓ ప్లాంట్ ద్వారా లారీ, ఆటో డ్రైవర్లకు మాత్రమే కాకుండా సమీప ప్రాంత ప్రజలకు కూడా శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛమైన నీటి వినియోగం వల్ల నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రజల ఆరోగ్య రక్షణలో ఈ ప్లాంట్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్లాంట్‌లో అధునాతన ఫిల్ట్రేషన్ సాంకేతికత, సమృద్ధిగా నిల్వ ట్యాంకులు, సురక్షిత పంపిణీ వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో కూడా ప్లాంట్ నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఆర్ఓ ప్లాంట్ ప్రారంభంతో లారీ మరియు ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు. తమ విజ్ఞప్తిని గౌరవించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన జిల్లా కలెక్టర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# నిరుపేదలకు ఇళ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**ఉదయం న్యూస్ :దేవనకొండ మార్చి 24**







అర్హులైన పేదలకు ఇల్లు, ఇల్ల స్థలాలు మంజూరు చేయాలని, ఇంటి నిర్మాణ వ్యయాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచి ఇవ్వాలని, అర్హులైన లబ్ధిదారులకు వికలాంగ, వితంతు, వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు డిమాండ్ చేశారు. మంగళవారశీ సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు దేవనకొండలో సిపిఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి వి.రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన ఇంటి స్థలాల హామీని అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. పట్టణంలో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు ఇస్తానని ఎన్నికల వాగ్దానం చేసి రెండు సంవత్సరాలు గడిచినా రాష్ట్రంలోని యన్డిఏ ప్రభుత్వం ఇవేమి పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు సిపిఐ పార్టీ పోరాటం చేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన సెంటున్నార స్థలాలు నిరుపేదలకు సరిపోదని అందుకే ప్రతి నిరుపేదకు మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేదలకు ఇండ్లు మంజూరు చేసి వాటికీ రు, 5 లక్షలు కేటాయించాలన్నారు. ఇంటి స్థలాల హామీని అమలు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు దరఖాస్తు చేసిన వారందరికి ఇండ్ల పట్టాలు మంజూరు చెయ్యాలన్నారు. అనంతరం తహసీల్దార్ సుదర్శన్ కి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తిమ్మప్ప కొండప్ప సిపిఐ మండల నాయకులు శేఖర్ కృష్ణ మధు రవి మద్దిలేటి హరిచంద్ర జహంగీర్ వీరస్వామి నరేష్ రఫీ రాము మిన్నయ్య ఆచారి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఎడిటర్: సి. శేఖర్ యం

# రూ.1 లక్షకు ఎంతొస్తుంది? పన్ను ఆదాకు ఏది బెస్ట్?



మీరు పన్ను ఆదా కోసం పెట్టుబడి పెట్టాలనుకుంటు న్నారా? మార్చి 31వ తేదీలోపు పూర్తి చేయండి. అలాగే కేంద్ర పథకం నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ ఎన్ఎస్సీ, 5 ఏళ్ల ట్యాక్స్ సేవింగ్ ఫిక్స్‌డ్ డిపాజిట్.. ఈ రెండింటిలో ఏది బెటర్? రూ.1 లక్ష డిపాజిట్ పై ఎందులో ఎంతొస్తుంది? ట్యాక్స్ బెనిఫిట్స్ ఎలా ఉన్నాయి.. అనేది తెలుసుకుందాం. పన్ను ఆదా పెట్టుబడుల కోసం చాలా రకాల మార్గాలు ఉన్నాయి. అందులో చాలా పాపులర్ అయినవి కేంద్ర పథకం నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్, 5 ఏళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్. ఈ రెండింటిలో పన్ను ఆదా బెనిఫిట్స్ తో పాటు ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, ఈ రెండింటిని పోల్చి చూసినప్పుడు ఎందులో ఎక్కువ లాభం? ఈ రెండు పథకాల ప్రయోజనాలు, పరిమితుల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఈ స్కీమ్స్‌లో రూ.1 లక్ష డిపాజిట్ చేస్తే ఎంత లాభం ఉంటుంది? నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ స్కీమ్‌లో ప్రస్తుతం 6.8 శాతం వడ్డీ రేటు వస్తోంది. ప్రతి ఏటా కంపౌండింగ్ బెనిఫిట్స్ లభిస్తాయి. అదే ట్యాక్స్ సేవింగ్స్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయానికి వస్తే వడ్డీ రేట్లు బ్యాంకులను బట్టి 6 శాతం నుంచి 8 శాతం వరకు ఉన్నాయి. ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ జమ చేస్తారు. ఎఫ్‌డీ రేట్లు ముందుగా ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తాయి. ఎన్ఎస్సీ పెట్టుబడులు సెక్షన్ 80సీ పరిధిలోకి వస్తాయి. దీంతో రూ.1.5 లక్షల వరకు పన్ను ఆదా చేసుకోవచ్చు. ఇది ఓవరాల్ రిటర్న్స్‌ని పెంచుతుంది. మరోవైపు.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ అనేది ట్యాక్స్ పరిధిలోకి వస్తుందని గుర్తుంచుకోవాలి. రూ. 40 వేల వడ్డీ లిమిట్ దాటితో 10 శాతం టీడీఎస్ కట్ అవుతుంది. ఇది సీనియర్ సిటిజన్లకు రూ.50 వేలుగా ఉంటుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపైనా రూ.1.5 లక్షల వరకు పన్ను బెనిఫిట్స్ పొందవచ్చు. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్‌లో కనీసం రూ.100 నుంచి పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్ఠ పరిమితి అంటూ ఏమీ లేదు. 5 ఏళ్ల ఫిక్స్‌డి డిపాజిట్లలో బ్యాంకులను బట్టి పెట్టుబడి లిమిట్ మారుతుంటుంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ స్కీమ్ లో 5 ఏళ్ల లాకిని పీరియడ్ ఉంటుంది. ప్రత్యేక సందర్భాల్లో ప్రీమెచ్యూర్ చేస్తే పెనాల్టీలు కట్టాలి. ఎఫ్‌డీలు సైతం 5 ఏళ్ల లాకిన్ పీరియడ్ ఉంటుంది. అయితే, కొన్ని బ్యాంకులు ప్రీమెచ్యూర్ విత్ డ్రా ఆప్షన్ అందిస్తున్నాయి. అయితే పెనాల్టీలు ఉంటాయి.

# ఒకేసారి 4 స్పెషల్ స్కీమ్స్ ప్రకటించిన బ్యాంక్..



చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తున్నాయి. ఇటీవలి కాలంలో పలు బ్యాంకులు కొత్త స్కీమ్స్ కూడా తీసుకొస్తున్నాయి. వీటి కింద ఎక్కువ వడ్డీ రేట్లు అందిస్తున్నాయి. కిందటి రోజు ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒక స్పెషల్ డిపాజిట్ స్కీమ్ తీసుకురాగా.. ఇప్పుడు మరో బ్యాంకు కూడా అదే బాటలో పయనించింది. ఏకంగా 4 స్పెషల్ బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై చాలా మంది ఆసక్తి చూపిస్తుంటారు. గత కొంత కాలంగా చాలా బ్యాంకులు వడ్డీ రేట్లను ఎక్కువగా ఆఫర్ చేస్తుండటం ఒక కారణం కావొచ్చు. బ్యాంకుల్లో డిపాజిట్లపై వడ్డీ రేట్లను బట్టి గ్యారెంటీ రిటర్న్స్ ఆశించవచ్చు. ప్రభుత్వ బ్యాంకుల కంటే ప్రైవేట్ బ్యాంకులు వడ్డీ కాస్త ఎక్కువ ఇస్తాయి. అయితే ఇంకా స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో ఎక్కువగానే ఉంటుందని చెప్పొచ్చు. పలు బ్యాంకులు కొంతకాలంగా డిపాజిట్లకు సంబంధించి కొత్త స్కీమ్స్ ఆఫర్ చేస్తున్నాయి. అంటే నిర్దిష్ట కాల పరిమితితో ఎక్కువ వడ్డీ రేట్లు అందిస్తూ ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని తీసుకొస్తున్నాయి. ఇప్పుడు నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఒకేసారి 4 స్పెషల్ ఎఫ్‌డీ పథకాల్ని ప్రకటించింది. దీంతో ఇప్పుడు రెగ్యులర్ సిటిజెన్లకు అత్యధికంగా 8.50 శాతం వడ్డీ అందుతుండగా.. సీనియర్ సిటిజెన్లకు మాత్రం 9.25 శాతం వరకు వడ్డీ అందుతోంది. ఈ మేరకు ఈ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు అధికారిక ప్రకటన విడుదల చేసింది. 2024, మార్చి 18 నుంచే కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. గరిష్టంగా రూ. 5 కోట్ల వరకు డిపాజిట్ చేయొచ్చని వెల్లడించింది. కొత్త స్పెషల్ స్కీమ్స్ వివరాలు ఇప్పుడు చూద్దాం. 366 రోజుల నుంచి 1095 రోజుల స్పెషల్ డిపాజిట్లపై జనరల్ సిటిజెన్లకు 7.75 శాతం వడ్డీ అందిస్తుండగా.. సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 8.50 శాతం వడ్డీ వస్తోంది.
400 రోజుల టెన్యూర్‌తో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం తీసుకురాగా.. ఇక్కడ రెగ్యులర్ సిటిజెన్లకు 8.4 శాతం, సీనియర్ సిటిజెన్లకు 9.15 శాతం వడ్డీ అందుతోంది. 555 రోజుల స్పెషల్ డిపాజిట్‌పై వరుసగా వీరికి 8.50 శాతం, 9.25 శాతం చొప్పున వడ్డీ ఇస్తోంది బ్యాంకు. 1111 రోజుల స్పెషల్ టెన్యూర్ డిపాజిట్‌పైనా ఇంతే మొత్తం వడ్డీ అందిస్తుండటం గమనార్హం.
ఈ బ్యాంకులో సాధారణంగా 7 రోజుల నుంచి పదేళ్ల వ్యవధి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సాధారణ
ప్రజలకు 3.25 శాతం నుంచి గరిష్టంగా 850 శాతం వరకు వడ్డీ ఇస్తోంది. ఇదే సీనియర్ సిటిజెన్ల విషయానికి వస్తే 4 శాతం నుంచి గరిష్టంగా 9.25 శాతం వరకు వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తోంది.
ఇతర స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల విషయానికి
వస్తే శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో రెగ్యులర్ సిటిజెన్స్‌కు 3.75 శాతం నుంచి 8.50 శాతంగా ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు 4 నుంచి 9.20 శాతంగా ఉంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో రెగ్యులర్ సిటిజెన్లకు పైమాదిరిగానే ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 9 శాతం వడ్డీ వస్తోంది.
సూర్యోదయ్ బ్యాంకులో రెగ్యులర్ సిటిజెన్లకు 4 నుంచి 9.01 శాతం, 4.40 శాతం నుంచి 9.25 శాతం వరకు వడ్డీ రేట్లు ఉన్నాయి.

# లక్షను రూ. 15 కోట్లు చేసిన స్టాక్ ఇది.. టార్గెట్ ప్రైస్ భారీగా పెంపు!



స్టాక్ మార్కెట్లలో షార్ట్ టర్మ్ కంటే దీర్ఘకాలంలో ఇన్వెస్టర్లు మంచి రిటర్న్స్ అందుకుంటారన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మనం అలాంటి ఒక స్టాక్ గురించే తెలుసుకుందాం. ఇక్కడ ముఖ్యంగా బోనస్ షేర్లతోనే ఇన్వెస్టర్ల పంట పండిందని చెప్పొచ్చు. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా ఐదు సార్లు బోనస్ షేర్లను ఇష్యూ చేయడం విశేషం. దీంతో పెట్టుబడిపై ఎన్నో రెట్ల రాబడి అందుకున్నారు. దీని గురించి చూద్దాం. మీరు స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారా? లాంగ్ టర్మ్ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ కేవలం స్టాక్ ధర పెరగడంతో మాత్రమే లాభం పొందడు. డివిడెండ్లు, బోనస్ షేర్లు, షేర్ల బైబ్యాక్, స్టాక్ స్ప్లిట్ వంటివి ఎన్నో ప్రభావితం చేస్తుంటాయి. దీంతో ఎలాంటి అదనపు పెట్టుబడి లేకుండానే అదిరిపోయే రిటర్న్స్ సొంతం చేసుకోవచ్చు. అందుకే దిగ్గజ పెట్టుబడిదారులు చాలా మంది కూడా స్టాను దీర్ఘకాలం హోల్డ్ చేయాలని చెబుతుంటారు. సక్సెస్ అయింది ఎక్కువగా అలాంటి వారే కావడం విశేషం. అలా దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో రిటర్న్స్ అందించిన స్టాక్స్‌లో ఒకదాని గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. అదే సంవర్ధన మదర్‌సన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్.
లాంగ్ టర్మ్ ఇన్వెస్టర్లకు ఇది ఏకంగా 1,38,900 శాతం రిటర్న్స్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ. 112 లెవెల్స్‌లో ఉంది. గత కొంత కాలంగా ఈ షేరు కాస్త ఒడుదొడుకులకు లోనైంది. అంతలా రిటర్న్స్ అందించలేదు. ఏడాదిలో 70 శాతం రిటర్న్స్ ఇచ్చినప్పటికీ సుదీర్ఘ కాలంలో మాత్రం భారీగా పెరిగింది. దీని మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 75.62 వేల కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ట ధర రూ. 126.50 కాగా.. కనిష్ట ధర రూ. 111.40 గా ఉంది. షార్ట్ టర్మ్‌లో పెద్దగా రిటర్న్స్ అందించని ఈ స్టాక్ లాంగ్ టర్మ్‌లో ఇన్వెస్టర్ల పంట పండించింది. తలరాతనే మార్చేసింది. 1999లో ఈ స్టాక్ ధర పైసా కంటే తక్కువే. అంటే 25 ఏళ్ల కింద కిందట ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టి అలాగే హోల్డ్ చేసినట్లయితే ఆ పెట్టుబడి ఇప్పుడు రూ. 15 కోట్లకు చేరింది.
5 సార్లు బోనస్ షేర్లు.. రెండు దశాబ్దాల వ్యవధిలో ఈ కంపెనీ ఏకంగా 5 సార్లు బోనస్ షేర్లను ప్రకటించింది. ప్రతిసారీ 1:2 రేషియోలో అంటే ఇన్వెస్టర్ దగ్గర ఉన్న ప్రతీ 2 షేర్లకు అదనంగా ఒక షేరు ఉచితంగా వచ్చి చేరింది. ఇలా మొత్తం 5 సార్లు ఇన్వెస్టర్లు ఫ్రీ షేర్లు పొందారు. మొదటగా 2012లో బోనస్ షేర్లు ప్రకటించగా.. తర్వాత మరో 4 సార్లు ఆఫర్ చేసింది. దీంతో షేర్ల సంఖ్య విపరీతంగా పెరిగిందని చెప్పొచ్చు. మదర్‌సన్ స్టాక్ రానున్న రోజుల్లో కూడా ముందుకు దూసుకెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రముఖ బ్రోకరేజీ సంస్థ ప్రభుదాస్ లీలాధర్ ఈ స్టాక్ బుల్లిష్ జోన్‌లో ఉన్నట్లు చెబుతోంది. స్టాక్ రేటింగ్ పెంచింది. బై కాల్ ఇచ్చి టార్గెట్ ప్రైస్‌ను రూ. 150 గా పేర్కొంది. ప్రస్తుత ధరతో పోలిస్తే ఇది దాదాపు 30 శాతం ఎక్కువే. ఇటీవల డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఈ కంపెనీ ఏకీకృత ప్రాతిపదికన రూ. 25,752. 26 కోట్ల నికర ఆదాయాన్ని ప్రకటించింది. నికర లాభం రూ. 570 కోట్లుగా నమోదైంది.

## వెంటనే పూర్తి చేయాలని ఆదేశం!

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొన్ని ఎంపిక చేసిన బ్యాంకులకు తీవ్ర హెచ్చరికలు చేసింది. సైబర్ దాడులు జరిగేందుకు అవకాశం ఉందని, అలాంటి రిస్క్‌లను ఎదుర్కొనేందుకు సెక్యూరిటీని తీవ్రతరం చేయాలని ఆదేశించింది. సీఎస్ఐటీఈ ప్రత్యేక తనిఖీల్లో లోపాలు గుర్తించినట్లు వెల్లడించింది. బ్యాంకుల పని తీరు, వాటి భద్రతపై ఎప్పటికప్పుడు నిఘా వేస్తుంది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. మార్గదర్శకాలను ఉల్లంఘించిన బ్యాంకులపై చర్యలు తీసుకోవడంతో పాటు సైబర్ దాడుల వంటి రిస్కులు ఎక్కువగా ఉన్న వాటిని హెచ్చరిస్తుంది. తాజాగా అలాంటి హెచ్చరికలే చేసింది. కొన్ని బ్యాంకులకు తీవ్రమైన సైబర్ దాడుల ముప్పు పొంచి ఉన్నట్లు హెచ్చరికలు చేసిందని ఇండస్ట్రీ వర్గాలు తెలిపాయి. వాటిని ఎదుర్కొనేందుకు వెంటనే సెక్యూరిటీని బలోపేతం చేసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నాయి. ఈ మేరకు సైబర్ సెక్యూరిటీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎక్జామినేషన్ సిఫార్సుల మేరకు బ్యాంకులకు హెచ్చరికలు పంపించింది రిజర్వ్ బ్యాంక్. తమ తనిఖీల్లో లోపాలు గుర్తించిన ప్రతి చోటా ఆర్‌బీఐ యాక్షన్ పాయింట్లను కూడా అందించింది. సీఎస్ఐటీఈ అనేది ఆర్‌బీఐకి అనుబంధంగా పని చేస్తుంది. విపత్తులను ఎదుర్కొనేందుకు బ్యాంకుల సన్నద్ధత, ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ ప్లాట్ ఫామ్స్ సామర్థ్యాలు, మోసాలను గుర్తించే సామర్థ్యం వంటి వివిధ రకాల బ్యాంకుల సామర్థ్యాలను అంచనా వేసేందుకు సహాయం చేస్తుంది. అన్ని బ్యాంకుల ఐటీ సిస్టమ్స్ లో లోతైనా పరిశీలన చేస్తుంది ఈ పర్యవేక్షణ బృందాలు. గ్రే ప్రాంతాలను గుర్తించి తీసుకువాల్సిన చర్యలను సూచిస్తాయి. అయితే, సాధారణంగా రిజర్వ్ బ్యాంక్ ప్రతి ఏటా నిర్వహించిన యాన్యువల్ రిస్క్ అసెస్మెంట్ తనిఖీలకు సీఎస్ఐటీఈ అనేది వేరుగా ఉంటుంది. బ్యాంకులపై నిఘా పెంచే క్రమంలో ఈ సెబర్ సెక్యూరిటీ ఫ్రేమ్ వర్క్ ప్రారంభించింది ఆర్‌బీఐ. 'బ్యాంకుల్లోని సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాల్లో ఉన్న లోపాలను గుర్తించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ సారి ఎక్కడ చర్యలు తీసుకోవాలో సూచిస్తూ కొన్ని యాక్షన్ పాయింట్లు అందించింది. ' అని ఓ బ్యాంక్ పేర్కొన్నట్లు మనీకంట్రోల్ పేర్కొంది. ఈ విషయంపై ఆర్‌బీఐకి ఇ-మెయిల్ పంపించగా ఎలాంటి సమాధానం రాలేదని తన కథనంలో పేర్కొంది. మరోవైపు.. ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ టి.రాబి శంకర్ ఫిబ్రవరి 9 వ తేదీన కీలక వ్యాఖ్యలు చేశారు. బ్యాంకింగ్ సెక్టార్ సరికొత్త సైబర్ సెక్యూరిటీ రిస్క్‌లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కస్టమర్ల సౌకర్యం సహా ఇతర అంశాలపై ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని, దాంతో పాటు మెరుగైన సౌకర్యాలను అందించాలన్నారు. ఈ మేరకు ముంబైలో జరిగిన 19 వ బ్యాంకింగ్ టెక్నాలజీ కాన్ఫరెన్స్ లో పేర్కొన్నారు. బ్యాంకులు తమ సెక్యూరిటీ వ్యవస్థలను బలోపేతం చేసుకోవాలని, లోపాలు గుర్తించిన వాటిని సరి చేసుకోవాలన్నారు.

# అడుగు దూరంలో మూడో ప్రపంచ యుద్ధం..



ఉక్రెయిన్‌తో గత రెండు సంవత్సరాలుగా యుద్ధం చేస్తోన్న రష్యా.. తన పంతం నెగ్గించుకునేందుకు ఎంతటి సాహసానికైనా వెనుకాడబోమని అంటోంది. ఆ దేశ అధ్యక్షుడు పుతిన్.. పలుసార్లు అణు యుద్ధం గురించి కూడా హెచ్చరించారు. ఉక్రెయిన్‌కు నాటో బలగాలు సాయం చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్యా, అమెరికా నేతృత్వంలోని నాటో కూటమి మధ్య ఘర్షణ తలెత్తితే అది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందని పుతిన్ అన్నారు. అయితే, దీన్ని ఎవరూ కోరుకోవడం లేదని తెలిపారు. నాటో దళాలు ఇప్పటికే ఉక్రెయిన్‌లో ఉన్నాయని చెప్పారు. మూడో ప్రపంచ యుద్ధం అడుగు దూరంలో ఉందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ దేశాలను హెచ్చరించిన పుతిన్.. అమెరికా నేతృత్వంలోని నాటో సైనిక కూటమి, రష్యా మధ్య ప్రత్యక్ష వైరుధ్యం అంటే మూడో ప్రపంచ యుద్ధానికి ఒక అడుగు దూరంలో ఉందని, అయితే అలాంటి దృశ్యాన్ని ఎవరూ కోరుకోవడం లేదని ఆయన అన్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధంతో రష్యా, పశ్చిమ దేశాల మధ్య సంబంధాలు 1962లో క్యూబా సంక్షోభం తర్వాత అత్యంత దారుణంగా దెబ్బతిన్నాయి. పుతిన్ తరుచూ అణు యుద్ధం గురించి హెచ్చరించినా కానీ ఉక్రెయిన్‌లో ణ్వాయుధాలను ఉపయోగించాల్సిన అవసరం తనకు ఎప్పుడూ కలగలేదని చెప్పారు.రాబోయే రోజుల్లో ఉక్రెయిన్‌లో నాటో సైనిక దళాలను మోహరించడాన్ని తాను తోసిపుచ్చలేనని గత నెలలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ వ్యాఖ్యానించారు. వీటిని తూర్పు ఐరోపాలోని పలు దేశాలు మర్ధించాయి. ఈ క్రమంలో మెక్రాన్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. రష్యా, నాటో బలగాల మధ్య యుద్ధ ముప్పు గురించి రాయిటర్స్ అడిగిన ప్రశ్నలకు పుతిన్ పై విధంగా స్పందిం చారు. ఆధునిక ప్రపంచంలో ఏదైనా సాధ్యమే అని ఆయన బదులిచ్చారు. 'ఇది పూర్తి స్థాయి మూడో ప్రపంచ యుద్ధం.. ఒక అడుగు దూరంలో ఉంటుందని అందరికీ స్పష్టత ఉంది.. దీని గురించి ఎవరికీ ఆసక్తి లేదని నేను భావిస్తున్నాను' అని రష్యా చరిత్రలో అతిపెద్ద విజయం సాధించిన తర్వాత పుతిన్ విలేకరులతో అన్నారు. అయితే, ఉక్రెయిన్‌లో నాటో సైనిక సిబ్బంది ఇప్పటికే ఉన్నారని, రష్యా యుద్ధభూమిలో ఇంగ్లిష్, ఫ్రెంచ్ రెండింటినీ మాట్లాడిందని పుతిన్ తెలిపారు. 'ఇందులో మొదట వారికి ఎటువంటి మంచి జరగడం లేదు.. ఎందుకంటే వారు అక్కడ పెద్ద సంఖ్యలో చనిపోతున్నారు' అని పేర్కొన్నారు.
ఇక, మార్చి 15 నుంచి 17 మధ్య రష్యా ఎన్నికల సమయంలో ఉక్రెయిన్ దాడులను తీవ్రతరం చేసింది. సరిహద్దు ప్రాంతాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించింది. ఉక్రెయిన్‌లోని ఖార్కివ్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడం అవసరమని మీరు భావిస్తున్నారా? అని అడిగిన ప్రశ్నకు పుతిన్.. దాడులు ఇలాగే కొనసాగితే తమ భూభాగాన్ని రక్షించడానికి రష్యా మరింత ఉక్రేనియన్ భూభాగం నుంచి బఫర్ జోన్‌ను సృష్టిస్తుందని చెప్పారు.
'ఈ రోజు జరుగుతున్న విషాద సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, కీవ్ పాలనలోని భూభాగాల్లో ఒక నిర్దిష్ట 'శానిటరీ జోన్'ని సృష్టించడానికి మేము ఏదో ఒక సమయంలో బలవంతపు చర్యలు చేపడతాం' అని పుతిన్ అన్నారు. అయితే, దీనికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించడానికి నిరాకరించిన పుతిన్.. అటువంటి జోన్ రష్యన్ భూభాగాన్ని చేరుకోకుండా విదేశీ ఆయుధాలను నిరోధించడానికి తగినంత పెద్దదిగా ఉండాలని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని తీవ్రతరం చేయడాన్ని మెక్రాన్ ఆపివేసి.. శాంతి స్థాపనలో కీలక పాత్ర పోషించాలని తాను కోరుకుంటున్నానని పుతిన్ అన్నారు.. 'నేను పదే పదే చెబుతున్నాను.. నేను మళ్లీ అదే చెబుతాను.. మేము శాంతి చర్చల కోసం ఉన్నాం.. కానీ శత్రువుల తూటాలు అయిపోతున్నందున కాదు' అని రష్యా అధ్యక్షుడు ఉద్ఘాటించారు.

# సార్వత్రిక ఎన్నికల వేళ ఈసీ సంచలన నిర్ణయం.. 6 రాష్ట్రాల హోం సెక్రటరీల తొలగింపు.. డీజీపీ కూడా!




లోక్‌సభ ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం తీసుకుంది. 6 రాష్ట్రాలకు చెందిన హోం శాఖ సెక్రటరీలను తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే ఓ రాష్ట్ర డీజీపీని కూడా విధుల నుంచి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.
సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల విడుదల చేసింది. ఈ క్రమంలోనే దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శు లను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలోనే బెంగాల్ పోలీస్ బాస్‌ను పక్కన పెడుతూ సంచలన ఉత్తర్వులు వెలువరించింది.
లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గుజరాత్, ఉత్తరప్రదేశ్, బీహార్, జారండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ హోం శాఖ కార్యదర్శులను ఎన్నికల సంఘం తొలగిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. అలాగే మిజోరం, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాల్లోని సీనియర్ అధికారులపై కూడా వేటు పడింది. మరోవైపు.. పశ్చిమ బెంగాల్ డీజీపీ రాజీవ్ కుమార్‌ను కూడా విధుల నుంచి ఎన్నికల సంఘం తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక ఈసీ తొలిసారి చర్యలు తీసుకుంది. బృహన్ ముంబై కార్పొరేషన్ అధికారులపైనా కూడా ఈసీ వేటు వేసింది. బీఎంసీ కమిషనర్, అదనపు, డిప్యూటీ కమిషనర్లను ఈసీ తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల విడుదల చేసింది. ఈ క్రమంలోనే దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శు లను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలోనే బెంగాల్ పోలీస్ బాస్‌ను పక్కన పెడుతూ సంచలన ఉత్తర్వులు వెలువరించింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.**

# ఫిట్‌గా, యాక్టివ్‌గా ఉంటారు..!











గృహిణులు శరీరానికి వ్యాయామం ఉండట్లేదని ఫీల్ అవుతూ ఉంటారు. రోజంతా ఇంటిపనులతోనే సరిపోతుంది.. ఇక వ్యాయామాలని సమయం ఎలా కేటాయించాలని బాధపడుతూ ఉంటారు. అయితే.. ఇంటి పని చేస్తూ కూడా ఫిట్‌గా ఉండొచ్చని నిపుణులు అంటున్నారు. గిన్నెలు శుభ్రం చేసుకోవడం, బట్టలు ఉతకడం.. ఇంటిని క్లీన్ చేసుకోవడం.. ఇలా మనం చేసే ప్రతి పనీ మన శరీరానికి వ్యాయామంలా పని చేస్తాయని నిపుణులు అంటున్నారు.?

తుడిస్తే.. వెన్నెముక స్ట్రాంగ్ అవుతుంది.. ఇల్లు ఊడవడం, తుడవడం.. లాంటి పనులంటే చాలామంది ఇట్రెస్ట్ చూపించరు. కానీ ఈ పనులు చేస్తే.. భుజాల్లోని కండరాల్లో కదలికలు జరిగి.. అవి మరింత దృఢమవుతాయి. అలాగే వెన్నెముక కూడా నిటారుగా ఉంటుంది. నిల్చొని చేస్తే.. కాళ్లు స్ట్రాంగ్ అవుతాయ్.. ఇంట్లో ఆడవాళ్లు ఎక్కువగా నిలబడే పనిచేస్తూ ఉంటారు. రోజంతా నిలబడి ఉంటే.. కాళ్లు లాగేస్తూ ఉంటాయి, లేదంటే 'నడుం నొప్పి వస్తుంది'. కొందరికైతే.. నీరసం కూడా వచ్చేస్తూ ఉంటుంది. ఇలా నిలబడి పనిచేస్తే..కాళ్లు, నడుం భాగంలోని కండరాలు దృఢమవుతాయని చెబుతున్నారు. షెల్ఫ్‌లు క్లీన్ చేస్తే.. ఇంట్లో ఉండే షెల్ఫ్‌లు, వస్తువులు శుభ్రం చేసేటప్పుడు మన భుజాలను పైకి, కిందికి కదపాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల భుజాల్లోని కండరాల్లో కదలికలు జరిగి అవి మరింత దృఢమవుతాయి. బట్టలు ఉతికి, ఆరేస్తే.. పొట్టలోని కండరాలకు మంచి వ్యాయామం అందుతుంది. అలాగే శరీరంలోని అనవసర క్యాలరీలు కూడా ఖర్చవుతాయి. కాబట్టి ఎప్పుడూ వాషింగ్ మెషీన్‌పై ఆధారపడకుండా.. అప్పుడప్పుడూ చేత్తో ఉతకడం అలవాటు చేసుకోండి. బట్టలు ఇంట్లోనే ఐరన్ చేసుకుంటే.. భుజాలు, కాళ్ల పిక్కల్లోని కండరాలకు వ్యాయామం అందుతుంది. బరువులెత్తితే.. మంచిదే.. ఇంటి పనుల్లో.. బరువులెత్తడం, వస్తువుల ను ఒకచోట నుంచి మరోచోటుకి మార్చడం కామన్. వీటి వల్ల కూడా శరీరానికి మంచి ఎక్సర్‌సైజ్ అందుతుంది. ఇలాంటి పనులు చేయడం వల్ల వెన్నెముక స్ట్రాంగ్ అవుతుంది. మోకాళ్ల సమస్యలూ రావు. అలాగే నడవడం, వంగడం లాంటివి చేస్తే.. నడుము స్ట్రాంగ్ అవుతుంది.

# ఆవనూనె ఇలా వాడితే గుండె, కీళ్ళ సమస్యలు దూరం..

చలికాలం వచ్చిందంటే మనం ప్రతి విషయాల్లోనూ మార్పులు చేయాలి. అలాంటి వాటిలో నూనె కూడా మార్చాలి. అందుకోసం ఆవ నూనె వాడడం మంచిది. ఆవాల నూనెతో ఉపయోగాలు

ఆవాల నూనెతో ఉపయోగాలు

చలికాలంలో ఉదయం ఎక్కువగా చలి ఉంటుంది. ఇది బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్స్ ఎక్కువగా స్ప్రెడ్ అవుతుంటాయి. ఇలాంటప్పుడు అనేక సమస్యలు వస్తాయి. వీటిని తగ్గించేందుకు మెడిసిన్ వాడతాం. అయితే, సమస్య వచ్చాక బాధపడే బదులు రాకముందే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మంచిది కదా. అందులో భాగంగా ఆవనూనె చాలా హెల్ప్ చేస్తుంది. దీనిని వాడితే అనేక సమస్యల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు.

ఆయుర్వేదంలో ఆవనూనెలో ఎక్కువగా ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి మన బాడీకి విటమిన్ ఇ, మినరల్స్‌తో పాటు పోషకాలను అందిస్తాయి. చలికాలంలో ఆవనూనె తీసుకోవడం చాలా మంచిది. దీని వల్ల చాలా లాభాలు ఉన్నాయి.

గుండె ఆరోగ్యానికి.. ఆవాల నూనెలో ఒమేగా 3, ఒమేగా 6 మూలకాలు ఉన్నాయి. ఇవి శరీరంలో రక్త ప్రసరణ సులభతరం చేస్తాయి. రక్తపోటుని కంట్రోల్ చేయడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని పెంచుతుంది. కాబట్టి, చలికాలంలో వంటల్లో ఆవ నూనె వాడడం వల్ల గుండె సమస్యలు దూరమవుతాయి.

జలుబు, దగ్గు.. జలుబు, దగ్గు సమస్యలతో బాధపడేవారు ఆవ నూనె వాడడం వల్ల రిలీఫ్‌గా ఉంటుంది. ఇందుకోసం కొద్దిగా ఛాతీపై ఆవ నూనె వేసి రుద్దాలి. దీని వల్ల ఛాతీలో పేరుకుపోయిన కఫం తగ్గిపోతుంది. దీని వల్ల బాడీలోని అదనపు నీరు కూడా తగ్గిపోతుంది. చాలా మందికి జలుబు ఎక్కువై శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బందిగా ఉంటుంది. అలాంటివారు ఆవ నూనె రాస్తే సమస్య తగ్గిపోతుంది.









అదే విధంగా వేడి నీటిలో కొద్దిగా ఆవ నూనె వేసి ఆవిరిపట్టినా ప్రయోజనం ఉంటుంది.

కీళ్ళనొప్పులు.. కలికాలంలో కాళ్ళు, చేతుల నొప్పులు ఉంటాయి. అందుకోసం ఆవ నూనెని చేసి వంట చేస్తే ఎముకల సంబంధిత సమస్యల దూరమవుతాయి. దీనికోసం వెల్లుల్లిని ఆవా నూనెలో వేసి మరిగించి నొప్పి ఉన్న చోట మసాజ్ కూడా చేయొచ్చు.

ఆర్థరైటిస్.. చలికాలంలో ఎముకల సమస్యలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, గోరువెచ్చని ఆవ నూనెని మసాజ్ చేస్తే రక్త ప్రసరణ పెరిగి కీళ్ళనొప్పులు, తీవ్రంగా ఉండే నొప్పులు దూరమవుతాయి.

నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# చలికాలంలో మీ గుండె జాగ్రత్త..!









శీతాకాలంలో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. వాతావరణ ఉష్ణోగ్రతలు వేగంగా తగ్గిపోవటానికీ, గుండె జబ్బులకీ మధ్య సంబంధం ఉందని స్వీడన్‌లోని లండ్ విశ్వవిద్యాలయం పరిశోధనలు స్పష్టం చేశాయి. చలికాలం హృదయ ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. ముఖ్యంగా, ఇప్పటికే గుండె సమస్యలు ఉన్నవారు.. చాలా జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. ఈ సీజన్‌లో ఎక్కువగా కరోనరీ ఆర్టరీ డిసీజ్ ముప్పు పెరుగుతుంది. ఈ సీజన్‌లో గుండె సమస్యలు రావడానికి కారణాలు, లక్షణాలు, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో హోమియోపతి వైద్యురాలు వందనా గులాటీ మనకు వివరించారు.

గుండె సమస్యలు ఎందుకు వస్తాయి.. గుండె కండరాలకు రక్తాన్ని సరఫరా చేయడానికి బాధ్యత వహించే కొరోనరీ ధమనులు ఇరుకైనప్పుడు హార్ట్ బ్లాక్ ఏర్పడ్నుంది. సూర్మరశ్మి తక్కువగా ఉండటం, చల్లగాలులు తీవ్రంగా వీచటం, వాతావరణంలో తేమ ఎక్కువగా ఉండటం.. ఇలాంటి పరిస్థితుల్లో మన శరీరంలో ఉష్ణోగ్రతను నెగ్గుకొచ్చే శక్తి తగ్గిపోయి.. ఆ ప్రభావం నేరుగా ఒంట్లోని అవయవాల మీద పడుతోంది. (థర్మల్ కండక్షన్). దీంతో రక్తనా ళాలు చలికి ప్రతిస్పందించి.. ధమనుల్లో రక్తపోటు పెరిగిపోయి.. తీవ్రమైన వణుకు, గుండెపోటు రావడానికి ఆస్కారం ఉంటోందని నిపుణులు అంటున్నారు. చల్లని వాతావరణంలో రక్తపోటు పెరుగుతుంది, ఇది గుండెపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. ఇది గుండె సమస్యలు ముప్పును పెంచుతుంది.

ఇవి తింటే.. గుండె సమస్యలు రావు..!

ఈ లక్షణాలు కనిపిస్తాయి.. ఛాతీ నొప్పి, అసౌకర్యం తరచుగా ఛాతీ బిగుతుగా అనిపించడం, ఒత్తిడిగా అనిపించడం జరుగుతుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది చిన్న పని చేసినా.. అలసటగా, బలహీనంగా అనిపిస్తుంది. గుండెకు రక్త ప్రసరణ తగ్గి.. మూర్ఛ, మైకము వస్తాయి.

వెచ్చగా ఉండండి.. ఈ సీజన్‌లో గుండె సమస్యలు, గుండె పోటు నుంచి రక్షణ పొందడానికి.. వెచ్చగా ఉండటం చాలా ముఖ్యం. మీరు వెచ్చగా ఉండటానికి ఉన్ని దుస్తులు ధరించండి. ఇవి చలి నుంచి.. రక్తనాళాలు కుంచించుకుపోకుండా నిరోధిస్తుంది.

రోజూ వ్యాయామం చేయండి.. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, రోజూ వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. వ్యాయామం మీ గుండెకు రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. చలికాలంలో బయట వ్యాయామం చేయడం కంటే.. ఇంట్లోనే వర్క్అవుట్స్ చేయండి.

హెల్తీ డైట్ తీసుకోండి.. మీ గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి.. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రొటీన్లు తీసుకోండి. వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లు, పీచు గుండె ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తాయి.

ఒత్తిడి తగ్గించుకోండి.. ఒత్తిడి కారణంగానూ గుండె సమస్యల ముప్పు పెరుగుతుంది. ఒత్తిడి తగ్గడానికి దోహదం చేసే ప్రాణాయామం, ధ్యానం వంటి వాటితో గుండెజబ్బు ముప్పు 48% వరకు తగ్గుతున్నట్టు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. కాబట్టి రోజూ కొంతసేపు ప్రశాంతమైన వాతావరణంలో వీటిని సాధన చేయడం మంచిది. నీళ్లు పుష్కలంగా తాగండి, ఎందుకంటే డీహైడ్రేషన్ గుండెపై ఒత్తిడిని కలిగిస్తుంది.

# ఇంట్లోనే పెడిక్యూర్ చేసుకోండిలా..!



బ్యూటీ పార్లర్‌లో పెడిక్యూర్ కోసం వందల రూపాయలు ఖర్చు చేస్తూ ఉంటారు. ఇంట్లోనే కొన్ని సహజ పదార్థాలతో మీ పాదాలను మెరిపించేయండి.

అందంగా ఉండాలని ఎవరికుండదు? అందంగా కనిపించడానికి ప్రయత్నం చేయని వారుండరు. ఈ రోజుల్లో.. జుట్టు నుంచి పాదాల వరకూ ప్రతి ఒక్కటీ అందంగా ఉండాలి అని కోరుకునే అమ్మాయిలే ఎక్కువ. అందం కోసం ఎంత ఖర్చైనా పెడుతున్నారు. మృదువైన, అందమైన కాళ్ల కోసం.. పార్లర్‌లో పెడిక్యూర్ చేయించుకుంటూ ఉంటారు. కొన్ని సార్లు పాదాలకీ అంత ఖర్చెందుకు అనిపిస్తుంది. ఇంట్లోనే కూర్చుని సహజ పదార్థాలతో మీ పాదాలను అందంగా, మృదువుగా మార్చుకోవచ్చు. అది ఎలానో ఈ స్టోరీలో చూద్దాం.

ముందుగా కాలి గోళ్ల పెయింట్‌ను తొలగించండి. తరువాత గోళ్లను అనుకున్న రీతిలో కట్ చేసుకోండి. ఆ తరువాత ఒక టబ్‌లో గోరువెచ్చని నీళ్లు తీసుకుని దానిలో చిటికెడు ఉప్పు, సుగంధ నూనే, నిమ్మరసం షాంపు వేసి 30 నిమిషాల పాటు పాదాలను నానబెట్టండి. ఉప్పును చేర్చటం వల్ల పాదాల్లోని దుమ్మును దూరం చేసి చర్మాన్ని మృదువుగా చేస్తుంది.

మంచి ప్యూమిస్‌స్టోన్‌తో మురికి వదిలేంత వరకూ స్క్రబ్ చేయాలి. లేదా గరుకుగా ఉండే పిండితో మడమలు అరికాళ్లు శుభ్రంగా రుద్దాం. పాదాల చుట్టూ పేరుకున్న మృతకణాలు, తెల్లనిపొర తొలగిపోయి మృదువుగా మారతాయి.

ఈ ప్రక్రియ మొత్తం పూర్తయిన తరువాత మర్దనా ఆయిల్ లేదా మాయిశ్చరైజర్‌తో పాదాలను మొదట సుతిమెత్తంగా, తరువాత కాస్త గట్టిగా మసాజ్ చేసుకోండి.

ఇప్పుడు స్క్రబ్ చేసుకోవడానికి రెండు స్పూన్ల కొబ్బరి నూనె, నాలుగు చెంచాల చక్కెర, స్పూన్ చొప్పున నిమ్మరసం, తేనెలను ఒక గిన్నెలో వేసి బాగా మిక్స్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని వేళ్లు, అరికాళ్లకు మసాజ్ చేసి, ఆపై నీటితో కడిగేసుకోవాలి. ఆ తర్వాత మాయిశ్చరైజర్ అప్లై చేసుకోండి.

వారానికి రెండు సార్లు ఇలా.. పాదాలను మెరిపించడంలో అరటితొక్కలు చక్కగా పనిచేస్తాయి. అరటితొక్కలను పాదాలపైన రుద్దితే మృతకణాలు, దుమ్మూ ధూళీ తొలగిపోతాయి. అరటి తొక్కలను ముక్కలుగా తరిగి కొద్దిగా తేనె వేసి పేస్టు చేయాలి. ఈ పేస్టుని పాదాలకు రాయాలి. అరగంట తరువాత సాధారణ నీటితో కడిగేయాలి. ఇలా వారానికి రెండుసార్లు ఇలా చేయడం వల్ల పాదాలు మృదువుగా మారడంతో పాటు, చక్కగా మెరుస్తాయి.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# శీతాకాలంలో మీ పిల్లల కళ్లను రక్షించడానికి..





శీతాకాలంలో పిల్లల కళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ఎందుకంటే.. కఠినమైన వాతావరణం వారి కళ్ల పై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అలెర్జీలు, కంటి వాపు, పొడిబారడం, కళ్ల నుంచి నీరు రావడం, కండ్లకలక వంటి సాధారణ వైరల్ ఇన్‌ఫెక్షన్లు.. ఎక్కువగా ఎటాక్ చేస్తుంటాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని ఈ సీజన్‌లో మీ పిల్ల కంటి ఆరోగ్యంపై మరింత కేర్ తీసుకుంటే మంచిది. కోయంబత్తూర్‌లోని శంకర ఐ హాస్పిటల్‌లోని పీడియాట్రిక్ ఆప్తాల్మాలజిస్ట్ డాక్టర్ రాజేష్ ప్రభు.. చలికాలంలో చిన్నారుల కంటి సంరక్షణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో మనకు వివరించారు.

రెప్పలు వేయమని గుర్తుచేయండి.. సాధారణంగా కొన్ని సెకన్లకోసారి కళ్లు ఆర్పుతాం. దీని ద్వారా కళ్లకు అలసట తగ్గడమే కాదు.. పొడిబారకుండానూ ఉంటాయి. ఈ డిజిటల్ జనరేషన్‌లో పిల్లలు ఫోన్లకు బాగా ఎడిక్ట్ అయ్యారు. గ్యాడ్జెట్లను చూసేప్పుడు కన్నులు ఆర్పడం మర్చిపోతూ ఉంటారు. దీంతో కళ్ల మంటలు, నీరు కారడం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి. కనురెప్పలు వేయమని వారికి, తరుచు గుర్తుచేయండి. అంతేకాదు, ఓ నిమిషం పాటు అదేపనిగా కనురెప్పలు మూయడం, తెరవడం చేయమనండి. అలాగే రోజులో గుర్తుంచుకొని మరీ ఇలా కొన్ని సెకన్లు చేయమనండి. కంటిచూపు సమస్యలు రాకపోవడమే కాదు, ఏకాగ్రతా పెరుగుతుంది.

సరిపడా నీరు తాగిపించండి.. సరిపడా నీళ్లు, ద్రవ పదార్థాలు తీసుకుంటే.. శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. సరిపడా నీళ్లు శరీరాన్ని క్లీన్ చేస్తుంది, టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. అంతేకాకుండా.. కంటి ఒతత్తిడిని తగ్గిస్తతుంది. మీ చిన్నారి హైడ్రేట్‌గా ఉండటానికి సరిపడా నీరు, ద్రవ పదార్థం అందించండి. రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు ఇవ్వండి.


పైకి.. కిందకి..గంటల కొద్దీ చదవడం, అదే పనిగా గ్యాడ్జెట్లను చూస్తూ కూర్చోవడం .. కళ్లపై ఒత్తిడిని పెంచుతుంది. రెండు కళ్లనూ పైకీ, కిందకీ నెమ్మదిగా పలుమార్లు తిప్పాలి. తర్వాత అన్ని మూలలూ కలిసేలా గుండ్రంగా తిప్పాలి. ఇలా మూడు సెట్లలా చేయిస్తే చాలు. ఈ వ్యాయామం కంటిని ఆరోగ్యంగా ఉంచుతుంది. శీతాకాలం ఎండ తక్కువగా ఉన్నా.. యూవీ కిరణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కంటికి హాని చేస్తాయి. మీ చిన్నారి కంటిని రక్షించడానికి.. వాళ్లు కూలింగ్ గ్లాసెస్ ధరించేలా చూసుకోండి. కళ్లద్దాలు.. పొగమంచు, వాయు కాలుష్యం నుంచి కూడా వారి కళ్లను రక్షిస్తాయి. రెండు అరచేతులను ఒకదానికొకటి మృదువుగా రుద్దుకొని కాస్త వేడి పుట్టగానే వాటిని కళ్లపై ఉంచుకోమని చెప్పాలి. దీంతో కళ్లకు రక్తప్రసరణ బాగా జరుగుతుంది. దృష్టి సంబంధిత సమస్యలు రావు. ఇలా 15 సార్లు చేయించాలి. ఆపై మనసులో ఏదైనా ఒక వస్తువును తలచుకుంటూ కళ్లు మూసుకొని అయిదు నిమిషాలు ధ్యానం చేయమనండి. ఇదీ కళ్ల ఆరోగ్యాన్ని రక్షిస్తుంది.

# కడుపు ఇన్ఫెక్షన్ ఉన్నవారు ఇవి తింటే..


















కొందరికి తీసుకున్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోవడం, గ్యాస్ట్రిక్ సమస్యలు, వికారం, వాంతులు వంటి సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయి. ఇవి కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా కావచ్చు. దీన్ని స్టమక్ బగ్ అని కూడా పిలుస్తుంటారు. ఇది జీర్ణవ్యవస్థకు వాపు కలిగించే ఒక ఇన్ఫెక్షన్. ఇది సాధారణంగా.. నోరోవైరస్, రోటవైరస్ కారణంగా వస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ కారణంగా.. వికారం, వాంతులు, అతిసారం, జ్వరం, పొత్తికడుపు నొప్పి వంటి సమస్యలు ఎదురవుతాయి. ఆరోగ్యకరమైన ఆహారంతో.. కడుపులో ఇన్ఫెక్షన్‌ను నయం చేయలేనప్పటికీ.. దీని లక్షణాలను తగ్గించడానికి కొన్ని ఫుడ్స్ సహాయపడతాయి, ఇవి సమస్య నుంచి త్వరగా కోలుకోవడానికి మద్దతు ఇస్తాయి. విరేచనాలు, వాంతులు డీహైడ్రేషన్‌కు దారితీస్తాయి. అందుకే కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా బాధపడేవారు.. సరిపడా నీళ్లు తాగడం చాలా ముఖ్యం. కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా బాధపడేవారు ఎలాంటి ఫుడ్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

అల్లం.. అల్లంలో శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి కడుపు లైనింగ్‌కు ఉపశమనం ఇస్తాయి. అల్లం వికారం నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. కడుపు ఇన్ఫెక్షన్ నుంచి.. ఇబ్బంది పడేవారు, అల్లం టీ తీసుకుంటే కడుపు ఇన్ఫెక్షన్ లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తుంది. వారి డైట్‌లోనూ అల్లం చేర్చుకుంటే మంచిదని నిపుణులు అంటున్నారు.

అరటిపండ్లు.. అరటిపండ్లు. సులభంగా జీర్ణమవుతుంది. అరటిపండ్లలోని ఫ్యాట్స్, పిండిపదార్థాలు, ప్రోటిన్, ఫైబర్, పొటాషియం, ఫాస్ఫరస్, పెప్టిన్, సుక్రోజ్, ఫ్రక్టోజ్, గ్లూకోజ్, విటమిన్-సి, విటమిన్-బి6 వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అరటిపండ్లలోని ఫైబర్ పేగు కదలికలను మెరుగుపరుస్తుంది. ఇది జీర్ణక్రియకు మేలు చేస్తుంది. కడుపు ఇన్ఫెక్షన్లతో బాధపడేవారు.. పండిన అరటిపండ్లు, అరటిపండు స్మూతీ తీసుకోవాలని నిపుణులు అంటున్నారు.

టోస్ట్.. నార్మల్ టోస్ట్ కడుపులోని అధిక యాసిడ్‌ను గ్రహిస్తుంది. ఇది కడుపు ఇన్ఫెక్షన్ నుంచి ఉపశమనం అందిస్తుంది. మీ డైట్‌లో హోల్‌గ్రేయిన్, గ్లూటెన్ ఫ్రీ టోస్ట్ తీసుకోండి.

పెరుగు.. పెరుగులో ప్రోబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ గట్‌లోని ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను సమతుల్యను పునరుద్ధరిస్తాయి. కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా ఇబ్బందిపడేవారు వారి డైట్‌లో పెరుగు తీసుకోవాలని నిపుణులు అంటున్నారు.

అన్నం.. తెల్ల అన్నం కడుపుకు సున్నితంగా ఉంటుంది, సులభంగా జీర్ణమవుతుంది. దీనిలో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శక్తి స్థాయిలను తిరిగి నింపడానికి సహాయపడతాయి.

చికెన్, కూరగాయలు సూప్.. కడుపు ఇన్ఫెక్షన్ కారణంగా ఇబ్బంది పడేవారు.. చికెన్, కూరగాయలు సూప్ తీసుకుంటే..కడుపుకు సున్నితంగా ఉంటుంది, శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి సహాయపడతాయి. వీటిలో విటమిన్లు, మినరల్స్ కూడా అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియకు కూడా మేలు చేస్తుంది.,

లీన్ ప్రోటీన్.. ఉడికించిన చికెన్, చేపలు, టోఫు వంటి లీన్ ప్రొటీన్ మూలాలను తీసుకోవడం వల్ల కండరాల కణజాలాన్ని బాగు చేయడాని, నిర్వహించడానికి తోడ్పడతాయి. ఎక్కువ మసాలాలు లేకుండా.. మైల్డ్‌గా తీసుకోండి.

చామంతి టీ.. చమోమిలే టీలో ఓదార్పు గుణాలు ఉన్నాయి, ఇది కడుపు నొప్పి నుంచి ఉపశమనం ఇవ్వడానికి.. తోడ్పడతాయి. ఇది జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. ఇది ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తుంది. కడుపు ఇన్ఫెక్షన్లతో బాధపడేవారు.. చామంతి టీ తీసుకోవాలని నిపుణులు అంటున్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# కసరత్తులు





వెండితెరపై పురాణ పాత్రలు పోషించడం అంటే ఆషామాషీ విషయం కాదు. అందులోనూ రాముడి పాత్రను పోషించాలంటే శారీరకంగా, మానసికంగా చాలా సన్నద్ధమవ్వాలి. అలాంటి మహత్తరమైన పాత్రను పోషించే అవకాశం నటులకు అరుదుగా వస్తుంటాయి. అలాంటి అద్భుత అవకాశం ఇప్పుడు ఇద్దరు హీరోలకు దక్కింది. దాంతో వెండితెరపై రాముడిగా అలరించడానికి ఆరు నెలల కాల వ్యవధిలో టాలీవుడ్ నుంచి మహేశ్, బాలీవుడ్ నుంచి రణబీర్ కపూర్ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ ఇద్దరు రాముళ్లలో ఎవరు అభినయంతో ఆకట్టుకుంటారోనని నెట్టింట జోరుగా చర్చ సాగుతోంది. అయితే 'వారణాసి' చిత్రంలో మహేశ్ రాముడిగా కనిపించేది చాలా తక్కువ సమయమే. కానీ వాల్మీకీ రామాయణం ఆధారంగా రూపుదిద్దుకుంటున్న 'రామాయణ'లో రణబీర్ పూర్తి స్థాయిలో రాముడిగా కనిపించనున్నారు. దాదాపు రూ. 4 వేల కోట్ల భారీ బడ్జెట్‌తో ఆ సినిమా రూపుదిద్దుకుంటోంది.

అందరికీ తెలిసిన రామకథను వెండితెరపై దృశ్యకావ్యంగా మలచబోతున్నట్లు బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ గతంలో ప్రకటించి అందరి దృష్టి తనవైపు తిప్పుకొన్నారు. అందుకు తగ్గట్లే ఎక్కడా రాజీ పడకుండా ఈ సినిమాను చిత్రీకరిస్తున్నారు. ఇటీవలే విడుదల చేసిన 'రామాయణ' గ్లింప్స్‌తో తన విజన్ ఎలాంటిదో అందరికీ పరిచయం చేశారు ఆయన. అంతర్జాతీయ ప్రేక్షకులకు మన ఇతిహాసం గొప్పదనాన్ని పరిచయం చేయడమే లక్ష్యంగా ఆయన ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో రణబీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా, యశ్ రావణుడిగా కనిపించనున్నారు. ఇందులో ఎంతో పవిత్రమైన రాముడి పాత్రను పోషించే అవకాశం రావడం తన అదృష్టంగా భావించి, ఎన్నో నియమాలు పాటిస్తూ ఆ పాత్రలో ఒదిగిపోవడానికి రణబీర్ కపూర్ కృషి చేశారు. తాత్కాలికంగా మాంసాహారాన్ని మానేసి కేవలం శాఖాహారానికి పరిమితమయ్యారు. శారీరకంగానూ రాముడిలా కనిపించడానికి చాలా కసరత్తులు చేశారు. ఆధ్యాత్మికతను పెంపొందించుకోవడం కోసం ధ్యానం సాధన చేశారు. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ సినిమా తొలి భాగం ఈ దీపావళికి విడుదల కానుంది. రెండో భాగం వచ్చే ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది.

చేస్తున్నారు
ఆయన. తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహా భారతం'కు ముందే ఆయన పౌరాణికంతో ప్రేక్షకులను పలకరిస్తుండడంతో ప్రేక్షకుల్లో అంచనాలు తారస్థాయిలో ఉన్నాయి. 'వారణాసి'లో రామాయణంలోని ఓ ముఖ్య ఘట్టాన్ని ఆయన ఆవిష్కరించనున్నారు. ఈ సన్నివేశాలు ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోయే విధంగా ఉంటాయని.. అద్భుతమైన థ్రిల్‌ను పంచుతాయని రాజమౌళి ఓ సందర్భంలో చెప్పారు. అయితే వాటి నిడివి సినిమాలో దాదాపు 25 నిమిషాలు మాత్రమే ఉంటుందట. ఈ సందర్భంలోనే మహేశ్ రాముడిగా కనిపించనున్నారు.

# ఎవరూ పెళ్లి చేసుకోవడం లేదు



సౌత్ సినీ ఇండస్ట్రీలో ఒకప్పుడు అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న హీరోయిన్ రేఖా వేదవ్యాస్ 2001లో విడుదలైన 'ఆనందం' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైంది. శ్రీను వైట్ల దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో ఆమె నటన యువతను విపరీతంగా ఆకట్టుకుంది. తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న రేఖ, ఆ తర్వాత తెలుగు, కన్నడ, తమిళ భాషల్లో వరుస అవకాశాలు అందుకుంది. ప్రధానంగా కన్నడ చిత్రసీమలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగి 30కి పైగా చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సంపాదించుకుంది.

సినిమా రంగంలో బిజీగా ఉన్న సమయంలోనే రేఖ అనూహ్యంగా తెరమరుగు కావడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను వెల్లడిస్తూ భావోద్వేగానికి గురైంది. గత కొన్నేళ్లుగా అనారోగ్య సమస్యలు వేధిస్తున్నాయని, శారీరకంగా మాత్రమే కాదు మానసికంగా కూడా చాలా కుంగిపోయానని ఆమె చెప్పారు. ఆరోగ్యం బాగోలేకపోవడంతోనే సినిమాలకు దూరం కావాల్సి వచ్చిందన్నారు. ఒక దశలో మళ్లీ ఫోటోషూట్లు చేసి, సినిమాల్లోకి రీఎంట్రీ ఇవ్వాలనుకున్నప్పటికీ ఆరోగ్య పరిస్థితి సహకరించలేదని తెలిపారు. పెళ్లి విషయంపై కూడా రేఖ ఓపెన్‌గా మాట్లాడారు. హీరోయిన్‌గా ఛాన్సులు అందుకున్న సమయంలో వివాహంపై పెద్దగా ఆసక్తి లేకపోయిందని, కానీ వయసు పెరుగుతున్న కొద్దీ జీవిత భాగస్వామి అవసరం అనిపించిందని తెలిపారు. అయితే తన ఆరోగ్య పరిస్థితిని చూసి సంబంధాలు ముందుకు రాకపోవడం బాధ కలిగించిందన్నారు. తొందరపడి తప్పు నిర్ణయం తీసుకోవడం కంటే ఆలస్యమైనా సరైన వ్యక్తి రావాలని ఆశిస్తున్నానని ఆమె చెప్పారు. బయటకు సినిమా జీవితాలు రంగులమయంగా కనిపించినా, వ్యక్తిగతంగా ఎన్నో కష్టాలు, ఒంటరితనం ఉంటాయని ఆమె మాటల్లో స్పష్టమైంది.

తెలుగులో రేఖ నటించిన సినిమాలు ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ సంపాదించాయి. 'దొంగోడు', 'ఒకటో నెంబర్ కుర్రాడు', 'జానకి వెడ్స్ శ్రీరామ్', 'అనగనగనగా ఓ కుర్రాడు', 'జాబిలి', 'ప్రేమించుకున్నాం.. పెళ్లికి రండి' వంటి చిత్రాల్లో ఆమె నటన ప్రత్యేకంగా నిలిచింది. కన్నడలో వరుస విజయాలతో స్టార్ హోదా దక్కించుకున్న రేఖ ఒక దశలో సౌత్ ఇండస్ట్రీలో డిమాండ్ ఉన్న హీరోయిన్‌గా గుర్తింపు పొందింది. అయితే వరుస పరాజయాలు, ఆరోగ్య సమస్యలు కలిసి ఆమె కెరీర్‌కు బ్రేక్ వేశాయి. 2014 తర్వాత సినిమాల్లో పెద్దగా కనిపించని రేఖ, అప్పుడప్పుడు టీవీ కార్యక్రమాలు, ఇంటర్వ్యూల ద్వారా మాత్రమే అభిమానులకు టచ్‌లో ఉంటున్నారు. ఇటీవల ఓ టీవీ షోలో నటుడు వేణు తొట్టెంపూడితో కలిసి పాల్గొన్న రేఖను చూసి అందరూ షాక్‌కు గురయ్యారు. ఒకప్పుడు క్యూట్ లుక్‌తో మెరిసిపోయిన ఆమె బక్కచిక్కిపోవడం అభిమానులను కలవరపరిచింది. రేఖ ఆరోగ్యం త్వరగా మెరుగుపడి, మళ్లీ పాత ఉత్సాహంతో ప్రేక్షకుల ముందుకు రావాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# సినిమా గురించి

దివంగత నటుడు ఉదయ్ కిరణ్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టి, అతి తక్కువ కాలంలోనే స్టార్ డమ్ అందుకున్నారు. లవర్ బాయ్‌గా ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. కెరీర్ ప్రారంభంలోనే ఎన్నో అద్భుతమైన విజయాలు చూసిన ఉదయ్ కిరణ్.. చిన్న వయసులోనే తనువు చాలించారు. ఆయన మరణం ఇప్పటికీ టాలీవుడ్‌లో ఒక తీరని లోటుగా మిగిలిపోయింది. ఉదయ్ లేకపోయినా ఆయన నటించిన సినిమాలు గుర్తు చేస్తూనే ఉంటాయి. తాజాగా ఉదయ్ కిరణ్ గురించి డైరెక్టర్ వీఎన్ ఆదిత్య ఆసక్తికర విషయాలు చెప్పారు.

ఉదయ్ కిరణ్, రీమాసేన్ జంటగా నటించిన చిత్రం 'మనసంతా నువ్వే'. వీఎన్ ఆదిత్య దర్శకత్వం వహించిన ఈ సినిమాని ఎంఎస్ రాజు నిర్మించారు. 2001లో విడుదలై ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర ఘన విజయం సాధించడమే కాదు, యూత్ ఫుల్ లవ్ స్టోరీలలో న్యూ ట్రెండ్ క్రియేట్ చేసింది. ఇటీవల వాలెంటైన్స్ డే కానుకగా ఈ చిత్రాన్ని రీ-రిలీజ్ చేశారు. దీనికి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషన్స్ లో భాగంగా దర్శకుడు వీఎన్ ఆదిత్య పలు మీడియా ఛానల్స్ కి ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ చనిపోవడానికి కొన్ని రోజుల ముందు కూడా తనతో మాట్లాడాడని చెప్పారు.

ఉదయ్ కిరణ్ ఆత్మహత్య చేసుకోడానికి ముందు తనకు ఫోన్ చేసి చాలాసేపు మాట్లాడారని, డిప్రెషన్ లో ఉన్నట్లు తనకు అనిపించలేదని, తన కోసం 'అత్తారింటికి దారేది' లాంటి బలమైన కుటుంబ విలువలతో కూడిన కథ రాయమని కూడా అడిగాడని వీఎన్ ఆదిత్య తెలిపారు. "మా ఇద్దరి చివరి ఫోన్ కాల్ లో చాలా ఎనర్జిటిక్ గా, గంటల తరబడి మాట్లాడుకున్నాం. మంచి సినిమాలు చేద్దాం అనుకున్నాం. అప్పుడే 'అత్తారింటికి దారేది' సినిమా ఇండస్ట్రీ హిట్ కొట్టింది. 'మన జోనర్ కి మార్కెట్ వచ్చింది.. మీకెందుకు కథలు రాయండి అన్నగారు. మంచి కథలు తీసుకురండి.. చేసిపడేద్దాం' అన్నాడు" అని ఆదిత్య చెప్పారు.అప్పటికే ఉదయ్ కిరణ్ నటించిన యాక్షన్ మూవీ 'శ్రీరామ్' ఫ్లాప్ అయిందని, 'అత్తారింటికి దారేది' హిట్ అవ్వడంతో అలాంటి ఫ్యామిలీ సినిమా చేయాలని భావించాడని ఆదిత్య తెలిపారు. "పవన్ కళ్యాణ్ లాంటి మాస్ కమర్షియల్ స్టార్ హీరో.. ఒక చిన్న ఫ్యామిలీ డ్రామా తీసి ఇండస్ట్రీ హిట్టు కొట్టాడు. ఇది అసలు మన జోనర్. ఇలాంటివి మనం ఈజీగా కొడతాం' అన్నాడు. ఆ రోజుల తర్వాత ఆయన చనిపోయాడనే వార్త వింటానని







# అనుకోలేదు.

టాలీవుడ్‌లో దూసుకుపోతున్న యంగ్ హీరోయిన్స్‌లో శివానీ నాగారం ఒకరు. గాయని, కూచిపూడి నృత్యకారిణిగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఆమె 2024లో వచ్చిన 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' చిత్రంతో హీరోయిన్‌గా వెండితెరకు పరిచయమై తొలి ప్రయత్నంలోనే ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. సహజమైన నటన, అమాయకత్వం కలగలిపిన స్క్రీన్ ప్రెజెన్స్ శివానీకి ప్రత్యేక గుర్తింపు తెచ్చాయి. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండానే పరిశ్రమలోకి అడుగుపెట్టి, కథా ప్రధాన చిత్రాలను ఎంచుకుంటూ ముందుకు సాగడం ఆమె ప్రత్యేకతగా మారింది.తాజాగా హే బలవంత్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సెన్సార్ సూచనలతో టైటిల్ మారిన ఈ చిత్రంలో ఆమె సుహాస్‌తో కలిసి నటించారు. గోపీ అచ్చర దర్శకత్వంలో రూపొందిన ఈ వినోదాత్మక చిత్రం ఫిబ్రవరి 20న విడుదల కానుంది. ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా శివానీ మాట్లాడుతూ, ఇందులో తాను అమాయకంగా కనిపిస్తూ నవ్వులు పంచే పాత్ర పోషించానని తెలిపారు. తండ్రీ, కొడుకుల భావోద్వేగం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని చెప్పారు.ఇప్పుడు శివానీ మరోసారి సుహాస్‌తో కలిసి నటించిన తాజా చిత్రం 'హే బల్‌వంత్' ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకు రానుంది.

మొదట ఈ సినిమాకు 'హే భగవాన్' అనే టైటిల్ పెట్టగా సెన్సార్ బోర్డు సూచనల మేరకు టైటిల్‌ను 'హే బల్‌వంత్'గా మార్చారు.

గోపీ అచ్చర దర్శకత్వం వహించిన ఈ వినోదాత్మక చిత్రానికి సంబంధించి ప్రమోషన్లు వేగంగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో శివానీ తన అనుభవాలను పంచుకున్నారు. 'అంబా జీపేట మ్యారేజి బ్యాండు' తర్వాత సుహాస్‌తో ఇది తన రెండో సినిమా అని చెప్పిన ఆమె, ఈసారి పూర్తిస్థాయి వినోదాత్మక పాత్రలో కనిపిస్తానని తెలిపారు. మొదటి చిత్రంలో తన పాత్ర గాఢతతో నిండిపోయి ఉంటే, ఈ సినిమాలో మాత్రం అమాయకంగా కనిపిస్తూ ప్రేక్షకులను నవ్వించే పాత్ర చేశానని చెప్పారు. ఈ పాత్రను ఎంతో ఆస్వాదిస్తూ చేశానని, షూటింగ్ మొత్తం సరదాగా సాగిందని వివరించారు.

# షేర్ చేశారు



ఇటీవల మెగాస్టార్ చిరంజీవి భుజానికి చిన్న ఆపరేషన్ జరిగింది. ఎక్స్ వేదికగా ఆయన ఈ విషయాన్ని షేర్ చేశారు. 'నా చేతికి కట్టు ఉండటం చూసి చాలా మంది శ్రేయోభిలాషులు నా ఆరోగ్యం గురించి ఆరా తీశారు. నా భుజానికి చిన్న కీ-హోల్ సర్జరీ జరిగింది. ప్రస్తుతం నేను కోలుకుంటున్నా. నా రోజువారీ పనులు సాఫీగా సాగుతున్నాయి. ఆర్థోస్కోపీ సర్జన్ డాక్టర్ నితిన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు. సర్జరీ విషయంలో తీసుకున్న జాగ్రత్తలతో సర్జరీ ప్రక్రియ సౌకర్యవంతంగా జరిగింది.

నా పట్ల మీరు చూపిస్తున్న ప్రేమ, అభిమానం, అందిస్తున్న దీవెనలకు మనసు ఎంతో సంతోషంగా ఉంది' అని ట్వీట్ లో పేర్కొన్నారు.

అల్లు శిరీష్ వివాహం సందర్భంగా అల్లు అరవింద్ దంపతులు ఆహ్వాన పత్రిక ఇవ్వడానికి వెళ్లిన సందర్భంలో తీసిన ఫొటోల్లో చిరంజీవి చేతికి కట్టు కనిపించింది. అప్పటి నుంచి అభిమానులు బాస్ చేతికి ఏమైంది అంటూ ఆందోళన చెందారు. ఈ క్రమంలో చిరంజీవి సోషల్ మీడియా వేదిక ఈ విషయాన్ని తెలిపారు.



# తొలి అడుగు

ఒకప్పటి స్టార్ హీరోయిన్, బీజేపీ నేత ఖుష్బూ సుందర్ కుమార్తె అవంతిక సుందర్ వెండితెర అరంగేట్రానికి సిద్ధమయ్యారు. ఆమె మలయాళ చిత్ర పరిశ్రమ ద్వారా హీరోయిన్‌గా పరిచయం కాబోతున్నారు. ఆమె నటిస్తున్న తొలి చిత్రానికి 'ఆరంభం' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఇటీవలే త్రిశూర్‌లోని చావక్కాడ్‌లో ఈ సినిమా పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, సుమారు 35 ఏళ్ల క్రితం 1991లో ఖుష్బూ సైతం మోహన్ లాల్ సరసన 'అంకుల్ బన్' అనే మలయాళ చిత్రంతోనే ఆ పరిశ్రమలో అడుగుపెట్టారు. ఇప్పుడు ఆమె కూతురు అవంతిక కూడా తల్లి బాటలోనే నడవడం విశేషం. ఈ కొత్త చిత్రంలో అవంతిక 'ఆరతి' అనే పాత్రలో కనిపించనున్నారు.

సుజేష్ అన్నీ ఈపెన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని స్టూడియో బెల్లారూహ్ పతాకంపై నిర్మిస్తున్నారు. ఇందులో ఇంద్రన్స్, విజయరాఘవన్, అల్తాఫ్ సలీం, కళాభవన్ షాజోన్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను మలయాళంతో పాటు తమిళంలోనూ విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. గోపీ సుందర్ సంగీతం, అజయ్ విన్సెంట్ ఛాయాగ్రహణం అందిస్తుండగా, రాజు సుందరం కొరియోగ్రఫీ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్

# సుప్రీంకోర్టు ఆదేశం



ప్రముఖ టాలీవుడ్ సినీ నటి ప్రత్యూష మృతి కేసులో సుప్రీంకోర్టు తుది తీర్పును వెలువరించింది. రెండు దశాబ్దాలకు పైగా నడుస్తున్న ఈ కేసులో జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం కీలక తీర్పును వెలువరించింది. సిద్ధార్థరెడ్డి పిటిషన్‌ను కొట్టివేస్తూ, నాలుగు వారాల్లో లొంగిపోవాలని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

సినీ నటి ప్రత్యూష 2002 ఫిబ్రవరి 23న మృతి చెందారు. ఈ కేసులో నిందితుడు సిద్ధార్థరెడ్డికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ తీర్పును సిద్ధార్థరెడ్డి హైకోర్టులో సవాల్ చేయడంతో జైలు శిక్షను రెండేళ్లకు కుదించింది. హైకోర్టు తీర్పును ప్రత్యూష తల్లి సరోజిని సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. మరోవైపు, శిక్షను రద్దు చేయాలని సిద్ధార్థరెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు.

ఈ కేసులో సుప్రీంకోర్టు ఇరువైపుల వాదనలు విన్నది. గత ఏడాది నవంబర్‌లో విచారణ పూర్తి చేసిన సుప్రీంకోర్టు, తీర్పును రిజర్వ్ చేసింది. ఈ కేసుకు సంబంధించి 24 ఏళ్ల తర్వాత ఈరోజు తీర్పును వెలువరిస్తూ, సిద్ధార్థరెడ్డిని లొంగిపోవాలని ఆదేశించింది. 2002లో తాను, ప్రత్యూష పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించామని, తాను ఆసుపత్రిలో చికిత్స పొందడంతో ప్రాణాలతో బయటపడ్డానని సిద్ధార్థరెడ్డి చెబుతున్నారు. తన కూతురు ఆత్మహత్యకు సిద్ధార్థరెడ్డి కారణమని సరోజిని ఆరోపించారు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.